వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 07 జనవరి 2024

## జనవరి 6నుంచి రేణిగుంట వరకు డెమో రైలు

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 6, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు రైల్వేస్టేషన్ ద్వారా నంద్యాల నుండి కడపకు వెల్లేటువంటి డెమో రైలు జనవరి 6వ తేది నుండి రేణిగుంట వరకు పొడిగించడం జరిగింది. దీనికి సంబంధించి ప్రొద్దుటూరు ముద్దు బిడ్డ జాతీయ కార్యదర్శి వై.సత్య కుమార్ కేంద్ర రైల్వేమినిష్టర్ అశ్విన్ వైశ్నవ్ కేంద్ర పర్యాటకశాఖ మంత్రి కిషన్‌రెడ్డి ద్వారా ఈ విశయం గురించి చర్చించగా జనవరి 6వ తేది నుండి కడప వరకే తిరిగే రైలు రేణిగుంట వరకు పొడిగించడం జరిగింది. ఈ సంధర్భం గా దీనికి సహకరించిన కేంద్ర రైల్వే మినిష్టర్ పర్యాటకశాఖ మంత్రికి భారతీయ జనతాపార్టీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్‌కి ప్రత్యేక ధన్యవాదాటు ప్రొద్దు టూరు ప్రజల తరపున తెలియ జేస్తున్నామని ప్రొద్దుటూరు రైల్వేస్టేషన్ కన్స ల్టేటివ్ కమిటి సభ్యులు నరేష్‌కుమార్, పర్లపాడు గౌరిశంకర్, చలపతిరావు, పట్టణ అధ్యక్షులు వంకధార నరేంద్రరావు, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు చెన్న మోహన్, రాగాల రమణయ్య చిన్న తెలిపారు. ఈ సంధర్భంగా వారు రైల్వే అధికారులకు, ప్రయాణీకులకు స్వీట్లు పంచి పెట్టారు.



తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన రమేష్ కుమార్ రెడ్డి

# బద్వేలులో గుప్పుమంటున్న గంజాయి

**మార్కెట్‌యార్డు అడ్డాగా అల్లరి మూకలు**
**గంజాయికి బానిసైన యువత**
**గొడవలకు దిగుతున్న అల్లరి మూక**



బద్వేలు, జనవరి6 (ప్రభాతవార్త ):

బద్వేలులో గంజాయి ఎక్కడపడితే అక్కడ దొరుకుతుండడంతో యువత మత్తుకు బానిసై గొడవలకు దిగే పరిస్థితి ఏర్పడుతోంది. మార్కెట్‌యార్డు అడ్డాగా చేసుకుని 20 నుంచి 40 మంది అల్లరిమూక సాయంత్రం అయిందంటే మద్యం గంజాయి సేవిస్తూ ఒకరిపై ఒకరు దాడిచేసుకునే దుస్తితి ఏర్పడుతోంది. గతంలో కూడా ఇలాంటి సంఘటనే చోటు చేసుకుంటే పట్టణంలో ఆ సంఘటన హల్‌చల్ చేసింది. ఈ మధ్యకాలంలో ఇలాంటి గొడవలు ఎక్కువగా జరుగుతు న్నట్లు సమాచాంర. గంజాయి సిగిరెట్ రూపంలో విక్రయాలు జరుపుతున్నట్లు సమాచారం. వీటిని ఈ అల్లరి మూకలు ఎక్కువగా వాడి మత్తులో గొడవలు చేసే పరిస్థితి ఏర్పడింది. ఈ మధ్యలో జరిగిన కొన్ని సంఘటనలకు ఈ గంజాయే ప్రధాన కారణమని సమాచారం. బద్వేలులో ఒకప్పుడు విచ్చలవిడిగా విక్రయి స్తున్న నేపథ్యంలో ఎక్సైజ్ శాఖాధికారులు దాడులు చేసి పలువురిపై కేసు పెటారు. ప్రధానంగా గాండ్లవీధిలో కొంతమంది విక్రయిస్తున్నట్లు సమాచారం మేరకు దాడులు చేపట్టారు. కుమ్మరికొట్టాల సమీపంలో కూడా విక్రయాలు జరిపి నట్లు తెలిసింది. అయితే ఈ గంజాయి ఎక్కడ నుంచి సరఫరా చేస్తున్నారు ఎవరు దీనిని అమ్మకాలు సాగిస్తున్నారు అనేది ఎక్సైజ్ , పోలీసుశాఖ తేల్చాల్సి ఉంది. గతంలో పోలీసులు కూడా గంజాయి విక్రయాలపై నిఘాపెట్టినట్లు సమా చారం. అనేక ప్రాంతాలను అడ్డాగా మార్చుకుని అల్లరిమూక గంజాయిని సేవిస్తూ విచ్చలవిడిగా గొడవలకు దిగుతున్నారు. దీనివలన యువత పెడదోవన పట్టడమే కాకుండా కుటుంబానికి ఆసరాగా ఉండాల్సిన కన్నబిడ్డలు దూరమవు తున్నారు. వీటికితోడు బద్వేలులో క్రికెట్ బెట్టింగ్ లు కూడా జోరుగా సాగుతున్నాయి. పోలీసులు గట్టి నిఘా పెట్టకపోవడంతో కొందరు క్రికెట్ బుకీలు గా మారి అనేక మంది క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడి అప్పుల పాలై డబ్బులు కట్టలేక ఊరు విడిచి వెళ్లినట్లు కూడా తెలుస్తోంది. ఈ గంజాయి, క్రికెట్ బెట్టింగ్‌లపై పెద్దగా దృష్టి పెట్టకపోవడం వలన విచ్చలవిడిగా తయారై గొడవలకు దిగు తున్నారు. పట్టణం లో మార్కెట్‌యార్డు, మహమ్మద్ కాలనీ, చాంద్ ధియేటర్ వెనుక వైపు, పోరు మామిళ్ల బైపాస్ రోడ్డు ప్రాంతాలలో గంజాయిని యువత సిగిరెట్ రూపంలో వాడుతున్నట్లు సమాచారం. పట్టణంలో కొంతమంది యువత గ్రూపులుగా ఏర్పడి గొడవలు చేసే పరిస్థితికి దారి తీస్తున్నాయి. ఇది ఇలాగే కొనసాగితే రాబోయే రోజు లలో పట్టనంలో అల్లరిమూక రౌడీలుగా తయారై ఎవరినైనా ఎదిరించే పరిస్థితి ఏర్పడుతోంది. ఈ విషయంలో పోలీసులు ప్రత్యేక దృష్టిపెట్టకపోతే మాత్రం రౌడీమూక ఇష్టానుసారంగా వ్యవహరించే పరిస్థితి ఏర్పడితే మాత్రం రాబోయే ఎన్నికలలో ఇలాంటి సంఘటనలు అనేకం జరిగే అవకాశం లేకపోలేదు.

# కార్పొరేట్‌కు ధీటుగా అభివృద్ధి చేస్తాం

## రాయచోటిలో వంద పడకల ఆసుపత్రి ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి





రాయచోటి, జనవరి 6, ప్రభాతవార్త

కార్పొరేట్‌కు ధీటుగా రాయచోటి వంద పడకల ఆసుపత్రిని అభివృద్ధి చేస్తా మని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం రాయచోటిలోని రూ.24.50 కోట్ల వ్యయవంతో నిర్మించిన వంద పడకల ఆసుపత్రి ప్రారంభోత్సవంలో ఎమ్మె ల్యే శ్రీకాంత్‌రెడ్డి, శాసన మండలి డిప్యూటీ ఛైర్‌పర్సన్ జకియా ఖానం, జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్, మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాషా పాల్గొన్నారు. తొలుత ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బేపారి మహ్మద్‌ఖాన్, ఆసుపత్రి పర్యవేక్షకుడు డా.టిడేవిడ్ సుకుమార్‌ల ఆధ్వర్యంలో ఘన స్వాగతాలు పలికారు. ముఖ్య అతి థులు ఆసుపత్రి ప్రధాన భవనానికి రిబ్బన్ కట్ చేసి జ్యోతి వెలిగించారు. సర్వ మత ప్రార్థనలు నిర్వహించారు. ఫార్మసీ కౌంటర్లు, వివిధ విభాగాలన్నిటినీ ప్రారం భించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో వంద పడకల ఆసుపత్రి రూపంలో మరో మణిహారం ఏర్పాటైం ద న్నారు. అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురైన రాయచోటి పట్టణ పరిధిలో దశా బ్దాల కాలంగా ఎదురుచూస్తున్న వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి సీఎం జగన్ నిధులు రూ.24.50కోట్లు మంజూరు చేశారన్నారు. ఆసుపత్రి పేద మధ్య తరగతి ప్రజల పట్ల సంజీవినిగా మారుతుందన్నారు. రాయచోటి నియోజకవర్గం పరిధి లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ద్వారా 10 మండలాల ప్రజలకు వైద్య సేవలు అందుతున్నాయన్నారు. 50 పడకల ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చాలంటూ దశాబ్దాలుగా రాజకీయంగానూ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పోరాటాలు చేశారని, గత ప్రభుత్వాలలో స్పందన కనిపించలేదని వైసీపీ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వంద పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్‌గా చేయించి నిధులు మంజూరు చేయించామని ఎటువంటి ఉద్యమాలు, డిమాండ్లు లేకుండానే సీఎం జగన్ వంద పడకల ఆసుపత్రికి నిధులు మంజూరు చేయడం అభినందనీయమని కొనియాడారు. కలెక్టర్ గిరీష, ఎమ్మెల్సీ జకియాఖానం మాట్లా డారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ బేపారి మహ్మద్ ఖాన్, పర్యవేక్షకుడు డా.డేవిడ్ సుకుమార్‌ల ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యు లు బయారెడ్డి, నారాయణరెడ్డి, రత్నం, సీనియర్ నాయకులు జమాల్ అలీఖాన్, అలీ నవాజ్‌ఖాన్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఫయాజర్ రెహమాన్, మార్కెట్ కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు వండాడి వెంకటేశర్లు, తబ్రేజ్, డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు చిదంబర్‌రెడ్డి, జేసీ ఎస్ కన్వీనర్ వడ్డీ వెంకటరమణారెడ్డి, బీసీ సెల్ విజయభాస్కర్, వీవీ ప్రతాప్‌రెడ్డి, జడ్పీటీసీలు మాసన వెంకటరమణ, వెంకటేశ్వరరెడ్డి, స్టేట్ సివిల్ సప్లై డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, పాల్గొన్నారు.



# శిక్షణా ప్రేరణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలి

## డిప్యూటీ డైరెక్టర్ జాకీర్ హుస్సేన్

రాయచోటి,జనవరి06, ప్రభాత వార్త :

10వ తరగతి విద్యార్థులు శిక్షణా ప్రేరణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని అన్నమయ్య జిల్లా డిప్యూటీ డైరెక్టర్ జాకీరఖ హుస్సున్ తెలిపారు. రాయచోటి పట్టణం ఎస్సీ బాలికల హాస్టల్ లో శనివారం 10వ తరగతి విద్యార్థులకు శిక్షణా ప్రేరణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్బంగా 10వ తరగతి విద్యార్థినీలనుద్దేశించి మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శిక్షణా ప్రేరణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. 10 వతరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమమంలో వార్డన్‌లు మాదవీ లత, లావణ్య విద్యార్థినీలు పాల్గొన్నారు.

# ప్రజా వినియోగిత సేవల చట్టాలపై అవగాహన ఉండాలి

## శాశ్వత లోక్అదాలత్ ఛైర్మన్ స్వర్ణ ప్రసాద్



కడప జనవరి 06, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరికి ప్రజా వినియోగిత సేవల చట్టాలపై అవగాహన ఉండాలని పర్మనెంట్ లోక్ అదాలత్ ఛైర్మన్ స్వర్ణ ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం కడప నగ రాజుపేట సిఎస్ఐ స్కూల్ మీటింగ్ హాల్ నందు "శాశ్విత లోక్అదాలత్" ఆధ్వ ర్యంలో.. పర్మనెంట్ లోక్ అదాలత్ ఛైర్మన్ స్వర్ణ ప్రసాద్ అధ్యక్షతన ప్రజా విని యో గిత సేవా రంగాల్లో న్యాయ సేవలపై.. విద్యా శాఖ డి.ఇ.ఓ.,డిప్యూటీ డి.ఇ.ఓ.లు వారి అధికారులకు, సిబ్బందికి అవగాహన కార్యక్రమం జరిగింది. స్వర్ణ ప్రసాద్ మాట్లా డుతూ.. ప్రజా వినియోగిత సేవలపై ఆయా శాఖలకు వచ్చిన కేసులను వెంట నే క్లియర్ చేయాలని, ఆయా శాఖ వారీగా కేసులపై సమీక్షించారు. ప్రతి ఒక్కరికి ప్రజా వినియోగిత సేవల చట్టాలపై అవగాహన ఉండాలని, ఎంతో ప్రయోజనం ఉం టుందన్నారు. పర్మినెంట్ లోక్అదాలత్ అందించే తీర్పు.. భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుతో సమానమని, పర్మినెంట్ లోక్ అదాలత్ (పిఎల్‌ఏ) ద్వారా ఫిర్యాదుదారులు ఎలాంటి కోర్టు ఖర్చులు లేకుండా సత్వర న్యాయ పరిష్కారం అందివ్వడం జరుగుతుందని అన్నారు. "పర్మ నెంట్ లోక్ అదాలత్" అనే వ్యవస్థ ఇద్దరు వ్యక్తుల మధ్య వివాదం (ఏ ఇతర కోర్టులో పెండింగ్ లేని) కలిగివున్న వారందరికి ఎలాంటి కోర్టు ఖర్చులు లేకుండా సత్వర న్యాయ పరిష్కారం అందించే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేయడమెనదన్నారు. కడప జిల్లా కోర్టు ఆవరణంలో ఉన్న ఈ వ్యవస్థ.. రాష్ట్ర హైకోర్టు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక చట్టమునకు లోబడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడిన దన్నారు. ఈ పర్మినెంట్ లోక్ అదాలత్ అందించే తీర్పు.. భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుతో సమానమన్నారు. ఈ తీర్పుకు ఎలాంటి అప్పీలు లేదని, దీని ద్వారా 10 రకాలైన ప్రజా ప్రయోజిత సేవా రంగాలకు సంబం ధించిన సేవల లో ఎలాంటి అవాంతరాలు, లోపాల వలన జరిగే నష్టాలకు సంబం ధించి త్వరిత గతిన న్యాయ పరిష్కారం పొందవచ్చున్నారు. ప్రజా ప్రాయోజిత సేవల్లో లోపం, పరిహారం కోసం దావా, సొమ్ము వసూలు, పర్మ నెంట్ లోక్ అదాలత్ నినాదము, ప్రజా ప్రయోజిత సేవలలో లోపాలతో కలుగు నష్టాలపై వచ్చే ఫిర్యాదులకు.. సం బందిత ప్రజా ప్రాయోజిత శాఖల అధికారులు ఎలా స్పందించాలి. జాతీయ లోక్ అదాలత్‌కు పర్మినెంట్ లోక్అదాలత్‌కు గలా వ్యత్యాసం అనేక అంశా లపై అవగా హన కల్పించారు. సాధారణ లోక్ ఆధాలత్‌లో ఇప్పటికే ఎన్నో కేసులను పరిష్కారం చేయడం జరిగిందన్నారు. అయితే.. లోక్ ఆధాలతో పరిష్కారం కాని మరిన్ని సమస్యలను ఈ పర్మినెంట్ లోక్ ఆధాలత్‌లో పరిష్కరించు కోవచ్చున్నారు. మరిన్ని పూర్తి వివరాలకు జిల్లా కోర్టు ఆవరణలోని పర్మనెంట్ లోక్ అదాలత్ కార్యా లయంలో సంప్రదించవచ్చని లేదా సెల్ నెంబర్లు : 8639684279, 9963731698 లకు కాల్ చేసి చట్టముపై సరైన అవగాహన పొందవచ్చని తెలియ జేశారు. కార్య క్రమంలో విద్యా శాఖ డి.ఇ.ఓ. రాఘవ రెడ్డి, డిప్యూటీ డి.ఇ.ఓ.లు వారి అధికారులు, పర్మనెంట్ లోక్ అదాలత్ మెంబెర్స్ ఎం. వి. సుబ్బా రెడ్డి, ఎం. ఆదినారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీని గెలిపించుకుందాం

## – టీడీపీ రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి సుగవాసి సుబ్రమణ్యం

చిన్నమండెం, జనవరి 6(ప్రభాతవార్త):

టీడీపీ పార్టీ సభ్యులందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీని గెలిపించి నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేయడంతో పాటు పార్టీ ఎంపిక చేసిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం పేర్కొన్నారు. శనివారం ఆయన చిన్నమండెం మండలానికి చెందిన టీడీపీ కార్యకర్తలతో పాటు రియల్ ఎస్టేట్ వ్యాపారి రామతుల్లాఖాన్ పిలుపు మేరకు చిన్నమండెంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ పార్టీ ప్రకటించిన అభ్యర్థులను గెలిపించుకుందామన్నారు. మనం దౌర్జన్యాలకు పోకుం డా వైకాపా దౌర్జన్యాలు అడ్డుకుందామన్నారు. తాను కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లి ఖార్జున, తెలుగు యువత అధ్యక్షుడు తౌహీద్‌ఖాన్, రియల్ ఎస్టేట్ వ్యాపారి రామతుల్లా ఖాన్, ఖాదర్‌ఖాన్, రాంప్రసాద్‌నాయుడు, బాలాచంద్రయాదవ్, తాజుద్దీన్ ఖాన్, రవినాయుడు, చెన్నకేశవరెడ్డి, రైస్‌మిల్ శంకర, రమణ, నాగరాజ, రామకృష్ణ, రాజేంద్ర, వెంకటరమణ, శివప్రసాద్, రంగా, జయశంకర, సైపుల్లా ఖాన్, తంజీర్ ఖాన్, వాజిద్, అంజి, చిన్న ఓబులేస్, మల్‌రెడ్డి, ఇనాయతుల్లా, హయత్ ఖాన్,



షేరుల్లాఖాన్, మస్తాన్, వాజింఖాన్, రామచంద్ర, లక్ష్మయ్య, నాగరాజు, గోపాల్, బాబ్జీ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాఠశాలలో గైర్హాజర్ పిల్లలను పర్యవేక్షించాలి

## ఎపి రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషనర్ బత్తుల పద్మావతి

కడప జనవరి 7, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషనర్ సభ్యులు బత్తుల పద్మావతి గారు వీరబ్రహేంద్ర స్వామి వారిని దర్శించుకొన్నారు. తరువాత కస్తూరి బాలిక విద్యాలయం మాదిరెడ్డి గ్రామం,బ్రాహ్మగారి మట్టం సందర్శించారు. మొదటిగా సిబ్బందితో సమావేశమై పాఠశాలను మానివేసిన పిల్లల జాబితా గుర్తించుట మరియు బాల్య వివాహాల నిర్మూలన అంశంలో క్షేత్రస్థాయిలోని సిబ్బంది తీసుకోవలసిన చర్యలు గురించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం పాఠశాలకు సంబంధించిన పలు రికార్డులను మరియు మౌలిక వసతులను కమిషన్ సభ్యులు పద్మావతి నిశితంగా పరిశీలించారు. ముఖ్యంగా పాఠశాలకు గైర్హాజరవుతున్న విద్యార్థులను గుర్తించి, క్షేత్రస్థాయిలోనే అన్ని లైన్ డిపార్ట్మెంట్ల సమన్వయంతో విద్యార్థులను మళ్ళీ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. బాలల హక్కులను వివరించి 1098 మరియు 100 టోల్ ఫ్రీ నెంబర్లు నంబర్లపై ప్రతి విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని అదేవిధంగా టోల్ ఫ్రీ నంబర్లు పాఠశాల గోడలపై ఉంచాలని, కంప్లైంట్ బాక్సులు పాఠశాల ఆవరణలో ఉంచి, పిల్లల నుండి వచ్చిన సమస్యలను ఎప్పుడు ఎప్పటికీ పరిష్కారం చేయాలని చెప్పారు. పాఠశాలను సందర్శించి రికార్డులను పరిశీలించిన ప్రతిభ అధ్యాపకులకు తగు సూచనలు చేసి, విద్యార్థిని విద్యార్థులతో ముచ్చటిం చారు. కార్యక్రమంలో డీసీపీయూ సిబ్బంది శ్రీమతి జి సునీత, పి ఓ ఐ సి, వై విజయ్ కుమారి, సోషల్ వర్కర్, శారదా దేవి పాఠశాల ఇన్చార్జ్ ఎస్ ఓ మల్లీశ్వరి, పాఠశాల సిబ్బంది పిల్లలు పాల్గొన్నారు.




# చంద్రబాబు ఆదేశిస్తే రాజంపేట నుంచి పోటీ చేస్తా

## టిడిపి నేత పోలి సుబ్బారెడ్డి

రాజంపేట అర్బన్, జనవరి 6 ప్రభాతవార్త



వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగు దేశంపార్టీ అధికారంలోకి రావడం ఖాయమని రాజంపేట మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్, సీనియర్ నేత పోలి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. శనివారం తన కార్యాలయంలో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవస్థలను నిర్వీర్యం చేసి సర్వ నాశ నం చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిదే అన్నారు. వ్యవస్థలను నాశనం చేయడంతో పాటు రాష్ట్రాన్ని కూడా అధో గతి పాలు చేశారని ధ్వజమెత్తారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఆదేశిస్తే రాజంపేట నుంచి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. అధిష్టానం ఆదేశాలే శిరోధార్యమని పేర్కొన్నారు. త్వరలోనే నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటించి పార్టీ అభివృద్ధికి పాటు పడతానన్నారు. అధికార వైకాపా పట్ల ప్రజలు విసిగిపోయారని అన్నారు. ప్రజా వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తుందన్నారు. జగన్ అరాచకపాలన పట్ల ప్రజలు విసిగిపోయారని చెప్పారు. తెలుగుదేశంపార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

శ్మశాన భూమి కబ్జా ...2లో

# సృజన, మానసిక సమ్మేళనమే బాలోత్సవం

## బాలోత్సవంలో డీఈవో ఎద్దుల రాఘవరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి వెల్లడి

కడప వైద్యవిభాగం, జనవరి 6, ప్రభాతవార్త



సృజన, మానసికోల్లాస సమ్మేళనమే బాలోత్సవానికి చిరునామా అని జిల్లా విద్యాశాఖాధికారి, సమగ్ర శిక్ష అభియాన్ ప్రాజెక్టు ఆఫీసర్ రాఘవరెడ్డి, డా.ఎ. ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. కడప నగరంలోని సెయింట్ జోసెఫ్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో పరిశ్రమల శాఖ రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ గోపాల్, అధ్యక్షతన నిర్వహించిన బాలోతవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. అంతకు ముందు సమగ్రశిక్ష అభియాన్ జిల్లా ప్రాజెక్టు అధికారి డా.ఎ. ప్రభాకర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. పాశ్చాత్యదేశాల్లో బాలల హక్కులకు బ్రహ్మరథం పడతారన్నారు. భారతీయ సంస్కృతీ సంప్రదాయాల్లో ప్రహ్లాదుని దగ్గర నుంచి బాలల హక్కుల వికాసానికి ప్రాధాన్యత లభిస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా బాలోత్సవ కమిటీ 42 విభాగాల ద్వారా పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తోందని కొనియాడారు. చదువుతో పాటు అన్ని రంగాల్లోనూ రాణించాల్సిన అవసరం ఏర్పడిందని ఉద్ఘో ధించారు. ప్రస్తుతం పాటలు, శ్లోకాలు, వ్యక్తిత్వ వికాసం, జీవితంలో వేగం పెరిగిపోయినసేపథ్యంలో విజ్ఞానం పెరుగుతుందన్నారు. డా.ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పిల్లల భవి ష్యత్తు పట్ల ఆందోళనలతో కూడి ఉందన్నారు. పిల్లల విజ్ఞానాన్ని గుర్తించి వారిని తీర్చిదిద్దాలన్నారు. సెయింట్‌జోసెఫ్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాదరావు, ఎల్లారెడ్డి, బాలోత్సవ కమిటీ సభ్యులు లక్ష్మీ రాజా, మాతా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ రోహిణిలు మాట్లాడారు. కార్య క్రమంలో తవ్వా సురేష్‌రెడ్డి, రిటైర్డ్ డిప్యూటీ డీఈవో నాగమునిరెడ్డి, బాలోత్సవ కమిటీ సభ్యులు మహేష్, సునీత, మృత్యుంజయరావు, ఉషా తులసి, ఎల్లేశ్వర రావు, వెంకటేశ్వర్లు, మధు, శివరాం, నాగమునిరెడ్డి, దేవదత్తం, అరుణ, రవి కుమార్, వెంకటసుబ్బయ్య, జిల్లా నలుమూలల నుంచి సుమారు రెండువేల మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## స్మశాన భూమి కబ్జా

రామాపురం, జనవరి 6, ప్రభాతవార్త



కర్నూలు-చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని అన్నమయ్య జిల్లా రామాపురం మండలం గువ్వల చెరువు గ్రామ సర్వే నంబరు 97లో 0.61 సెంట్లు భూమిని ఆ గ్రామ వైసీపీ సర్పంచ్ భర్త శివయ్య ఆయన అన్నదమ్ములు పేరు మీద స్మశాన స్థలాన్ని రిజిస్టర్ చేసుకొని భూ కబ్జాకు పద్దారని శనివారం స్మశాన స్థలంలోనే హిందూ ముస్లింలు ధర్నా చేస్తూ నినాదాలు చేశారు. ఈ స్మశాన భూమిని గువ్వల చెరువు గ్రామం రెడ్డివారిపల్లెకు చెందిన మదరాసు పట్టాభిరామయ్య వద్ద నుంచి 13.5.1943లో గువ్వల చెరువు ముస్లిం గ్రామస్థులు ఆయన నన్నేమియా అబ్దుల్ రెహ్మాన్ ఫతే అహ్మద్ తదితరులు కొన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు గ్రామంలో ముస్లింలు మరణిస్తే దహన సంస్కరణలకు వాడుకుంటున్నారు. ఈ స్థలం చుట్టూ ప్రహరీగోడ కూడా నిర్మించారు. ఈ స్థలాన్ని ఇటీవల 14.12.2023లో డాక్యుమెంట్ నంబరు 4572/23లో ఆ గ్రామ సర్పంచ్ భర్త శివయ్య ఆయన సోదరులు సహదేవయ్య, మురళీకృష్ణ, విజయ రాఘవులు, మల్లికార్జున, బండారు సుభాషిని పేర్ల పైన ఆ స్థలాన్ని రిజిస్టర్ చేసుకున్నట్లు గ్రామస్థులు తెలిపారు. వైసీపీ నాయకులు ఎక్కడ చూసినా ఎక్కడ ప్రభుత్వ స్థలాలు ఉంటే వంకల్లో, వాగులు, కొండలు కూడా కబ్జా చేస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ధర్నా కార్యక్రమంలో మాజీ ఫైరోజ్, ఆజాం బాషా, జమృత్, శంషీర్, గంటా మహబూబ్ బాషా, జాఫర్‌ఖాన్, శ్రీనివాసులు, ఆర్ఎంపీ డా.రమణ, నియంతుల్లా, సాబ్‌జాన్, ఖదీర్, గౌస్, హిందూ ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్‌డే

– జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్

కడప క్రైం, జనవరి 6, ప్రభాతవార్త



పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవెన్స్‌డే నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు, ఆయా విభాగాలలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది బదిలీలు, వ్యక్తిగత స్పౌస్, చిల్డ్రన్స్, మెడికల్ సమస్యల గురించి జిల్లా ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ సిబ్బంది సమస్యలను విని వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని భరోసా కల్పించారు. సిబ్బంది ఫిర్యాదుల సమస్యలను పరిష్కరించాలని సంబంధిత జిల్లా పోలీసు కార్యాలయ అధికారులను ఆదేశించారు.

## న్యాయ విజ్ఞాన సదస్సు

కడప లీగల్, జనవరి 6, ప్రభాతవార్త

పీసీ అండ్ పీఎన్‌డీటీ యాక్ట్ ప్రకారం మహిళల హక్కుల రక్షణ నిబంధనలు తదితర అంశాలపై న్యాయవిజ్ఞాన సదస్సును జిల్లా న్యాయవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫకృద్దీన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల హక్కుల రక్షణ నిబంధనలను వివరించి సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్రూణహత్యలు చట్టరీత్యా నేరం, లింగ సమానత్వం లింగ నివృత్తిని, లీగల్ సర్వీస్ అథారిటీ యాక్ట్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం, ఉచిత న్యాయ సహాయం మొదలగు అంశాలను వివరించారు. కార్యక్రమంలో శాంత, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మనోహర్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నిర్మల నర్సింగ్ కాలేజీ సిబ్బంది నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

## చదువులబాబుకు సత్కారం

ప్రొద్దుటూరు క్రైం, జనవరి 6, ప్రభాతవార్త



ఈనెల 5, 6, 7 తేదీల్లో ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో శ్రీరాజరాజ నరేంద్రుల వారి పట్టాభిషేక సహస్రాబ్ది ఉత్సవాల సందర్భంగా రాజమహేంద్ర వరంలో గైట్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ తెలుగు మహాసభల్లో వక్తగా కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహీత డీకే చదువుల బాబు పాల్గొన్నారు. ఆదికవి శ్రీ నన్నయ వేదికపై నేటి పిల్లలు, తల్లి దండ్రుల సమస్యలు, పిల్లలను తీర్చిదిద్దడంలో సాహిత్యం పాత్ర అనే అంశంపై ఆయన మాట్లాడారు. అనంతరం కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహీతలు చొక్కపు వెంకటరమణ, పత్తిపాక మోహన్, చదువుల బాబును సత్కరించారు.

## బీఈడీ కళాశాలలపై చర్యలు తీసుకోండి

కడప ఎడ్యుకేషన్, జనవరి 6, ప్రభాతవార్త



బీఈడీ ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు కౌన్సెలింగ్ పూర్తి కాక మునుపే ఇష్టానుసారంగా మేనేజ్‌మెంట్ సీట్ల భర్తీ చేశారని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్, మాజీ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి సగిలి రాజేంద్ర ప్రసాద్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాహుల్, సునీల్‌కుమార్, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి శ్రీనాథ్ యాదవ్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మనోజ్ ఆరోపించారు. నగరంలో సెయింట్ జోసెఫ్ బాలుర పాఠశాలలో వారు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలో కొనసాగుతున్న బీఈడీ ప్రైవేటు కళాశాలలు కౌన్సెలింగ్ అడ్మిషన్ల ప్రక్రియ పూర్తి కాకముందే సీట్లు భర్తీ చేశారని అది కూడా స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఇతర రాష్ట్రాలైన ఒడిశా, పశ్చిమ బెంగాల్, బీహార్‌కు చెందిన విద్యార్థులను చేర్చుకోవడం జరిగిందని అది కూడా ఇష్టానుసారంగా తమకు నచ్చినట్లు ఒక్కో సీటుకు రూ.70 వేలు నుంచి రూ.90వేల వరకు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం సరికా దన్నారు. ఇప్పటికైనా స్పందించి మాయ ప్రైవేటు బీఈడీ కళాశాలపై విచారణ జరిపి బీఈడీ చేరడానికి స్థానిక అభ్యర్థులకు అవకాశం కల్పించాలన్నారు.

## మళ్ళీ సియం జగనే : ఎమ్మెల్యే రాచమల్లు

రాజుపాళెం, జనవరి06, ప్రభాతవార్త



వెల్లాల శ్రీసంజీవరాయస్వామి ఆశీస్సులతో అందరి చల్లని దీవెనలతో మళ్ళీ సియం జగనే అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి అన్నారు. ఇచ్చిన మాటలకు కట్టుబడి మన ముఖ్యమంత్రి జగనన్న విడతల వారిగా పెన్షన్‌ను 2 నుంచి 3వేలకు పెంచిన పెన్షన్లను శనివారం వెల్లాల పుణ్యక్షేత్రంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి వృద్దులకు, వికలాంగులు, వితంతువులకు పెన్షన్‌లను అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి 3వేలు నేడు అందించటమే కాదు మీఅందరి దీవెనలు, వెల్లాల శ్రీసంజీవ రాయస్వామి ఆశీస్సులతో మళ్ళీ సియం జగనే కావటం కాయమని వచ్చే ప్రభుత్వంలో మీ పెన్షన్ రూ.3వేల నుండి రూ.5వేల వరకు పెంచుతామని, మీకోసం మీకష్టాలు తెలిసినవాడిగా జగనన్నను ఒప్పించి మీరుణం తీరర్చుకుంటా మని ఎమ్మెల్యే రాచమల్లు తెలిపారు. కార్యక్రమంలో పోరెడ్డి నర శింహ్మారెడ్డి, ఓబులరెడ్డి, సునంద, జడ్పిటిసి సభ్యురాలు అంజనీకుమారి, మండల అధ్యక్షురాలు సాత్రిసలోమి, మండల ఉపాధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, రాజా రాంరెడ్డి, ఎంపిడిఓ వెంకటరెడ్డి, బలరామిరెడ్డి, ఆలయకమిటి మాజీ చేర్మెన్ విజ యలక్ష్మి, గోవర్ధన్‌రెడ్డి, శివనాగిరెడ్డి, ప్రవళ్ళిక, ప్రభావతమ్మ, మధుసూధన్‌రెడ్డి, వెంకటరెడ్డి, గౌతంరెడ్డి, కామిశెట్టి బాబు, రంగారెడ్డి, జనానందు పాల్గొన్నారు.

## గ్రామాల్లో వీధిలైట్లు ఏర్పాటు

కలికిరి, జనవరి 6, ప్రభాతవార్త



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీలోని గ్రామాల్లో శనివారం స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, కార్యదర్శి గాయత్రి ఆధ్వర్యంలో వీధిలైట్లు ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామాల్లో ఇటీవల కొన్ని వీధి లైట్లు మరమ్మతుకు గురై వెలగకపోవడంతో గ్రామస్థులు సర్పంచ్ దృష్టికి తెచ్చారు. స్పందించిన సర్పంచ్ రెడ్డిరామ్ పంచాయతీ నిధులతో కొత్తలైట్లు కొనుగోలు చేసి శనివారం పంచాయతీలోని గ్రామాల్లో వీధిలైట్లు ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో గ్రామస్థులు సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామాల్లో ప్రజలకు ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందిస్తూ ప్రజల సమస్యలు పరిష్కరిస్తుండడంతో గ్రామస్థులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## ఉద్యోగుల జీతాలు, అలవెన్సులు చెల్లించాలి

దువ్వూరు, జనవరి 6, ప్రభాతవార్త



యునైటెడ్ ఎలక్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఇంత వరకు జీతాలు, అలవెన్సులు చెల్లించకపోవడంతో స్థానిక విద్యుత్తు సబ్‌స్టేషన్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో యాజమాన్యానికి వ్యతిరేకంగా నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ డివిజన్ అధ్యక్షుడు రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి నాయబ్ రసూల్ మాట్లాడుతూ ఇప్పటి వరకు జీతాలు వేయకపోవడం శోచనీ యమని కార్మికులు, ఉద్యోగులు కార్మికులు బ్యాంకుల్లో రుణాలు తీసుకొని ఈఎంఐ పెనాల్టీ కట్టాల్సి వస్తుందన్నారు. ఉద్యోగులకు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రేట్ జేఎల్ఎంలకు రావాల్సిన అలవెన్సులు చెల్లించి వారిని వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. 6వ తేదీ వచ్చినా జీతాలు ఇవ్వక పోవడం దారుణమన్నారు. ప్రతినెలా 1వ తేదీన జీతాలు రాకపోతే ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాగసుబ్బయ్య, నాగమల్ల య్య, డివిజన్ సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్దురాలు మృతి

దువ్వూరు, జనవరి 6, ప్రభాతవార్త

మండల పరిధిలోని ఎడమడక గ్రామం వద్ద కడప-కర్నూలు జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎర్రబల్లె మహబూబ్‌బీ(74) అనే వృద్దురాలు రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. మహబూబ్‌బీ పుల్లయ్య టీవీఎస్ వాహనంలో కూర్చొని వస్తుండగా మైదుకూరు నుంచి చాగలమర్రికి వెళ్లే కారు వేగంగా ఢీకొంది. దదీంతో మహబూబ్‌బీ మృతి చెందగా పుల్లయ్యకు గాయాలయ్యాయి. అతన్ని ప్రొద్దుటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్పై శ్రీనివాసులు తెలిపారు.

## ఖాజీపేటకు చేరిన అయోధ్య అక్షింతలు

ఖాజీపేట జనవరి 6, ప్రభాతవార్త



అయోధ్యలో రామ మందిరం ప్రారంభోత్సవం జరుగుతుందన్న తరు ణంలో అయోధ్య నుంచి దేశంలోని అన్ని గ్రామాలకు అక్షింతలు పంపిణీ చేస్తున్నారు. అందులో భాగంగా మండల కేంద్రమైన ఖాజీపేటకు శనివారం చేరుకున్నాయి విశ్వహిందూ పరషత్ అక్షింతలు తెచ్చిన వారికి ఘనంగా స్వాగతం పలికారు. అన్ని గ్రామాలలోని ప్రజలతో సమావేశమై అయోధ్యలో నిర్వహిస్తున్న రామ మందిరం గురించి ప్రజలకు వివరించి అన్ని గ్రామాలలోని, అన్ని కుటుంబాలకు అక్షింతలు పంపిణీ చేసే విధంగా సమావేశంలో చర్చించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి, సుబ్రహ్మణ్యం, ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఎస్మా చట్టాన్ని ప్రయెగించడం దుర్మార్గం

మైదుకూరు జనవరి 6, ప్రభాత వార్త



ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం జగన్మోహన్‌రెడ్డి దుర్మార్గానికి పరాకాష్ట అని, తక్షణమే జీవోను రద్దు చెయాలని అంగన్వాడి కార్యకర్తలు కోరారు, రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు నిర్వహిస్తున్న సమ్మె 26వ రోజుకు చేరుకున్న నేపథ్యంలో మైదుకూరులో అంగన్వాడీలు నిరవధిక నిరాహార దీక్షను ప్రారంభించామన్నారు. ఈ సంధర్భంగా ప్రాజెక్టు నాయకురాలు భారతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము అంగన్వాడీల సమస్యలను సానుకులంగా పరిష్కరించాలని ఎకోశాన అనుకోవడం లేదని అందువలననే అనేకమార్లు భయపేట్టె ప్రయత్నాలు చేసిం దని, ఓవైపు కాలయాపన చేస్తూ మరో వైపు విధులకు హజరు కమ్మంటు పలు రకాలుగా భయబ్రాంతులకు గురిచేస్తూందని ఆరోపించారు. ఎస్మా చట్టం అమలుకు ఆగ మేఘాల మీద జీవోను విడుదల చేసిన ప్రభుత్వం అంగన్వాడీల న్యాయమైన డిమాండ్ల కోసం జీవోలను ఎందుకు విడుదల చేయడం లేదని విమర్శించారు. న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మెను విరమించేది లేదన్నారు. మొదటి రోజు దీక్షలో జి.లక్ష్మి, యం.లక్ష్మి, చెన్నక్రిష్ణమ్మ, రామ తులసీ, మాబుచాన్, ఈశ్వరమ్మ, ధనలక్ష్మీ . వీరమ్మ, రజీయ పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉన్నత భవిష్యత్‌కు హుండీ ఖాతాలు తెరవండి

డిసిసి బ్యాంకు చేర్మెన్ ఝూన్సీ రాణి

రాజుపాలెం, జనవరి 06, ప్రభాతవార్త



విద్యార్థుల ఉన్నభవిష్యత్‌కు హుండీ ఖాతాలను వ్యసాయ సహకారపరపతి సంఘంలో తెరవాలని ఆప్‌కాబ్ డిసిసి బ్యాంకు చేర్మెన్ మల్లెల ఝూన్సీ రాణి తెలిపారు. మండల కేంద్రమైన రాజుపాలెంలో శనివారం టంగుటూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం భవనం ఆధునీకరణ ప్రారంభంనకు ముఖ్య అథిధులుగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఆప్‌కాబ్ చేర్మెన్ ఝూన్సీ రాణీ పాల్గోని నూతన హంగులతో రూపుదిద్దుకున్న ఆధునీకరణ భవనంను ప్రారంభించారు. ఈ సందర్బంగా ఝూన్సీ రాణీ మాట్లాడుతూ వాణిజ్య బ్యాంకుల కంటే రైతులకు మంచి సేవలను అందించు వ్యవసాయసహకార పరపతి సంఘాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. చిన్నపిల్లలు, విద్యార్థులు వారి మంచి భవిష్యత్‌కు హుండీ ఖాతాను తెరవాలని ఈ ఖాతాలలో ఓ హుండీ పిల్లలకు ఇచ్చి వారు పొదుపును చేసుకుంటే దానిలోని నిల్వలకు 5రెట్లు ఋణం పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి సలోమి, మండల ఉపాధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, సిఇఓ రాజేంద్రకుమార్, సురేషకుమార్, సర్పంచ్ సాజియా, గౌసియా, అధ్యక్షులు బాలనాగిరెడ్డి, సహదేవరెడ్డి, శ్రీనివాసులు, రాజారామ్మోహన్‌రెడ్డి, చెన్న క్రిష్ణారెడ్డి, చెన్నారెడ్డి, వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

## మా ఉద్యమం ఆగదు : ఏఐటియుసి

రాయచోటి, జనవరి06, ప్రభాత వార్త :

అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా నిరవదిక సమ్మెలో బాగంగా గత 26 రోజులుగా సుండుపల్లె ప్రాజెక్టులో నిరవదిక సమ్మె నిర్వహిస్తుంటే కార్మిక వర్గాల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని అంగన్వాడీ వర్కర్స్ అండ్ వెల్ఫేర్ అసోషియోషన్ జిల్లా కన్వీనర్ నాగేశ్వరి జిల్లా కో కన్వీనర్ సరోజమ్మలు తెలిపారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గత 25 రోజులుగా సమ్మె చేస్తుంటే పట్టించుకోలేని కారణం చేత 24 గంటలు నిరాహార దీక్ష చేపడుతున్నామని తెలిపారు.

## రాబోయే ఎన్నికల్లో వైసిపికి బుద్ది చెప్పండి : భూపేష్

ముద్దనూరు, జనవరి 6, ప్రభాతవార్త



ముద్దనూరు మండలంలోని బడుగువారిపల్లె గ్రామంలో "బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమం శనివారం జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి నిర్వహించారు. ముందుగా ఆంజనేయ స్వామి, శ్రీసీతారామ స్వాముల గుడిలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం నాయకులు, కార్యకర్తలతో, అభిమానులతో ఇంటింటికి తిరు గుతూ అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చిన సీఎం జగన్‌మోహన్ రెడ్డి కరెం టు చార్జీలు, బస్సుచార్జీలు, ఇంటి పన్ను పెంచి పేద, మధ్య తరగతి వారికి ఇబ్బందులు గురిచేస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలని కోరారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన మిని మేనిఫెస్టో వలన రానున్న ఎన్నికల్లో మహిళలు సైకిల్ గుర్తుకు ఓటువేసి చంద్రబాబు నాయుడుని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బడుగువారిపల్లె గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకలు నడిపి ఓబులేసు, సుబ్బిరెడ్డి, సుబ్బారెడ్డి, బాబ్జి(గంగాధర్), ఓబులేసు, మహేష్, చిన్న ఓబులేసు, నాగేంద్ర, మల్లి, గ్రామ నాయకులు, ముద్దనూరు మండలం తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీలో ప్రవీణ్‌రెడ్డి

ప్రొద్దుటూరు, జనవరి 6, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 3వ వార్డు రాంనగర్‌లో శనివారం నిర్వహించిన బాబుష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణి చేశారు. కార్యక్రమంలో సుబ్రమణ్యం, రాజా, రాము, టిడిపి పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మెన్ బండి విజయభాస్కర్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి, తాటిశ్రీనివాస్ యాదవ్, పొట్టిపాడు గంగా ధర్, వెంకటసుబ్బయ్య, పాణ్యం సుబ్బరాయుడు, ఇట్టే సునీల్‌కుమార్, తమ్మిశెట్టి శ్రీనివాసులు, సుంకర వేణుగోపాల్, మిట్ట బాలచరణ్‌కుమార్, నాయబ్, కరీముల్లా, సురసుర శ్రీనివాసులు, ద్వారకానగర్ శ్రీనివాసులరెడ్డి, శ్రీదేవి, పల్లా లక్ష్మిదేవి, 28వ వార్డు లక్ష్మిదేవి, కృష్ణవేణి, మధు, పుల్లయ్య, జనసేన మురళీ, జీలాన్ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## షెడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

ప్రొద్దుటూరు, జనవరి 6, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణంలోని చెన్నకేశవ స్వామి దేవాలయంలో ఉత్సవాలు నిర్వహించేందుకు అవసరమైన షెడ్డు నిర్మాణానికి దాతల సహకారంతో 7లక్షల తో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి శనివారం భూమిపూజ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఎంతో చరిత్ర కలిగిన దేవాలయాలు ఉన్నాయని, వాటి అభివృద్ధి కనుమరుగున పడిందని తెలిపారు. గత పాలకులు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రార్థణా దేవాలయాలను పునరుద్ధరించక పోవడం బాధాకరమన్నారు. మూడు సంవత్సరాలుగా ప్రొద్దుటూరుని యోజికవర్గంలోని ప్రధాన దేవాలయాలను పునరుద్ధరించేందుకు శ్రీకారం చుట్టామన్నారు. స్థానిక రామేశ్వరం రామలింగేశ్వర, వెల్లాల సంజీవ రాయస్వామి దేవాలయాలను పునరుద్ధరిస్తున్నామని అందులో భాగంగా ఎంతో పురాతనమైన చెన్నకేశవస్వామి దేవాలయం దసర ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఉత్సవాలను వైభవంగా జరిపేందుకు అవసరమైన షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశామన్నారు. ఈ దేవాలయాన్ని పూర్తిస్థాయిలో పునరుద్ధరించేందుకు తన వంతు సహకారం ఉంటుందన్నారు. అతి త్వరలో దాతలు ఉతవ కమిటి తాను కలిసి సమావేశం ఏర్పాటు చేసి దేవాలయ పునరుద్ధరణపై ఒక ప్రణాళిక తయారుచేసి పనులు ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో దసర ఉత్సవకమిటి సభ్యులు పాల్గొన్నారు.

## ఆదరణ పొందుతున్న చల్లా రాజగోపాల్ అన్నదానం

ప్రొద్దుటూరు, జనవరి 6, ప్రభాతవార్త



సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ కృష్ణాలయ యాదవ సేవాసమితి అధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆధ్వ ర్యంలో ప్రతి శనివారంతో పాటు పౌర్ణమిరోజున నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి ప్రజల నుండి విశేశ ఆదరణ పొందుతోన్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా శనివారం స్థానిక పాతబస్టాండ్ ఆవరణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని చల్లా రాజ గోపాల్ ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాన కార్య క్రమం ప్రారంభించినప్పటి నుండి ప్రజలు ఎంతో ఆదరిస్తున్నారని తెలిపారు. ప్రజల ఆదరణ చూసి మరెన్ని రోజులు అన్నదాన కార్యక్రమాలు చేసేలా ప్రయత్ని స్తామన్నారు. అమ్మవారి ఆశీస్సులతో భవిష్యత్తులో మరిన్ని కార్య క్రమాలు చేసే విధంగా శక్తిని ప్రసాదించాలని ఆయన కోరారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ కడుపునిండా భుజించి తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చల్లా రవిశంకర్‌యాదవ్, మూరబోయిన శ్రీనివాస్ యాదవ్, సీతంపల్లె రమణ, ప్రసాద్, జయచంద్ర, నాయిబ్రాహ్మణ శ్రీనివాసులు, రామచంద్రారాజు, మేసునాథరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

## వైసిపి నేతలకు సన్మానం

కడప వైద్యవిభాగం, జనవరి 6, ప్రభాతవార్త

చిన్నచౌకు బైపాస్ రోడ్డులో ల్యాక్మి సెలూన్‌ను నారాయణరెడ్డి, గౌరీ శనివారం ప్రారంభించారు. అతిథులుగా కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, బద్వేలు ఎమ్మెల్యే సుధా, నగర మేయర్ సురేస్‌బాబు, సి.కె.దిన్నె జడ్పీటీసీ సభ్యులు నరేన్‌రెడ్డి హాజరయ్యారు. వీరిని ల్యాక్మి సెలూన్ అధినేతలు సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ మా ల్యాక్మీ సెలూన్‌లో పెడిక్యూర్, మెడిక్యూర్, బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్, స్పా హెయిర్ కలర్, మొదలగు వాటిని మా సెలూన్ బ్యూటీ షియన్ చేయబడునన్నారు. మా సేవలు సద్వినియోగం చేసుకోవాలని నగర ప్రజలను కోరారు. ప్రారంభోత్సవం సందర్భంగా బ్యూటీషియన్ సెలూన్‌లపై 30శాతం రాయితీ ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ లక్ష్మీ నారాయణరెడ్డి, చంద్రారెడ్డి, ఏరియా మేనేజర్ ప్రసన్నకుమార్, ఓబుల్‌రెడ్డి, హాసిని, సాయి, మల్లేశ్వరి, కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు, మిత్రులు పాల్గొన్నారు.

## స్పందనకు-వందనం

ముద్దనూరు, జనవరి 6, ప్రభాతవార్త

శుక్రవారం వార్త దినపత్రికలో "వేటగాళ్ల చేతిలో బలి అవుతున్న జాతీయ పక్షులు" అనే శీర్షికకు స్పందనకు-వందనం, మండల పరిధిలోని కొట్టాలపల్లె, జిఎన్ఎస్ఎస్ ప్రధాన కాలువ సమీపంలో మూడు జాతీయ పక్షులు మృతి చెందినట్లు ఫారెస్ట్ అధికారి అశోక్‌కుమార్ తెలిపారు. ఫారెస్ట్ అధికారి తెలిపిన వివరాల మేరకు శుక్రవారం జిఎన్ఎస్ఎస్ ప్రధాన కాలువలోకి త్రాగునీటి కోసం వచ్చి అక్కడే మృతి చెందినట్లు తెలిపారు. గొర్రెలకాపరులు ఇచ్చిన సమాచారంతో ఫారెస్ట్ అధికారులు ఘటన స్థలానికి వెళ్లి వాటిని పరిశీలించి శనివారం పోస్టుమార్టం అనంతరం కాల్చి బూడిద చేసినట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు. విష గులికలు తినడం వల్ల మృతి చెందినట్లు వివరించారు. తాగునీటి కోసం జీఎన్ఎస్ఎస్ కాలువ సమీపంలోకి వస్తున్న నెమళ్లను పట్టుకునేందుకు కొందరు వేటగాళ్లు కాలువ పరిసర ప్రాంతాల్లో మత్తు గులికలను వేసి అవితిని స్పృహ కోల్పోయిన తరువాత పట్టుకుంటున్నారని స్థానికులు వాపోతున్నారు. అటవీశాఖ అధికారులు స్పందించి వేటగాళ్లపై ప్రత్యేక నిఘా ఉంచుతామని ఎఫ్ఓ అశోక్‌కుమార్ యాదవ్ తెలిపారు.

## రిమ్స్‌లో జగనన్నా పెన్షన్ ఇచ్చిన కౌన్సిలర్ ఇర్ఫాన్

ప్రొద్దుటూరు, జనవరి 6, ప్రభాతవార్త



మున్సిపల్ పరిధిలోని 13 వార్డు సున్నంబట్టి వీధికి చెందిన ఓ మహిళ కౌన్సిలర్ ఇర్ఫాన్‌బాషకు ఫోన్ చేసి తన తల్లి అనారోగ్య కారణంగా కడప రిమ్స్‌లో అడ్మిట్ అయి చికిత్స తీసుకుంటుందని, పెన్షన్ ఎలాగోలా వచ్చే విధంగా చేయాలని కోరింది. ఈ సంధర్భంగా కౌన్సిలర్ ఇర్ఫాన్ బాష వెంటనే స్పందించి వాలంటీర్ ద్వారా స్వయంగా హాస్పిటల్‌కు వెళ్లి నగదు పింఛన్ రూ.3వేలు అందచేసి ఇది మీ జగనన్నా ప్రభుత్వం అని, ధైర్యం చెప్పారు. తమ ఆరోగ్య వివరాలు తెలుసుకున్న కౌన్సిలర్ ఇర్ఫాన్ బాషకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ చైతన్యలో క్రీడా వేడుకలు

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 6, ప్రభాతవార్త



స్థానిక శ్రీ సాయి రాజేశ్వరి కాలనీ లో ఉండే శ్రీచైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో క్రీడా దినోత్సవాన్ని నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట సుబ్బయ్య తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టూటౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఇబ్రహీం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ చదువుతో పాటు క్రీడలు ముఖ్యమని, ప్రతి విద్యార్థి తనకు వచ్చిన క్రీడల పై ఆసక్తి పెంచుకొని తదనుగుణంగా ప్రాక్టీస్ చేస్తూ రాణించాలని ఆకాంక్షిం చారు. పాఠశాల ఏజీఎం నాగిరెడ్డి మాట్లాడుతూ శ్రీచైతన్య విద్యా సంస్థ ల్లో అడక మిక్స్‌తో పాటు క్రీడలపైన కూడ ప్రోత్సాహం అందిస్తూ, జిల్లా, రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనే విధంగా వ్యాయామ ఉపాధ్యాయులు కృషి చేస్తామని తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ వీణాకుమారి మాట్లాడుతూ విద్యార్థు ల్లో ఏకాగ్రతను, నాయకత్వ లక్షణానికి మానసిక ఉల్లాశానికి, శారీరక ధృడత్వా నికి ఈ క్రీడలు ఎంతగానో తోడ్పడతాయని అన్నారు. కార్యక్రమంలో అడక మిక్ కోఆర్డి నేటర్ మురళీధర్‌రావు, అకడమిక్ డీన్ జనార్ధన్, సిబ్యాచ్ ఇంచార్జ్ విశ్వనాథ్, ప్రైమరి ఇంచార్జ్ రాజేవి, వ్యాయామ ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొని విజేతలకు మెడల్స్, ప్రశంసాపత్రాలు అందించారు.

## వైకాపా అరాచకపాలనకు స్వస్తి పలకాలి

– కడప పార్లమెంట్ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి

పులివెందుల, జనవరి 6, ప్రభాతవార్త



రాష్ట్రంలో వైకాపా అరాచకపాలనకు స్వస్తి పలకాలని కడప పార్లమెంట్ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి అక్కులుగారి విజయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పులివెందులలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో నాలుగు న్నరేళ్లగా వైకాపా అరాచకపాలనకు స్వస్తి పలికేందుకు ప్రజలకు సిద్ధం కావాలని కోరారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపు తప్పాయని, కరెక్టు మార్గంలోకి రావాలంటే తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి కావల్సిన ఆవశ్యకత ఏర్పడిందని ఆయన అన్నారు. తెదేపా అధికారంలోకి వస్తే ప్రజలకు అమలు చేస్తే సంక్షేమ పథకాల మేనిఫెస్టోను ఆయన వివరించారు. ఏపీలో బీసీ సబ్‌ప్లాన్ నుండి సంక్షేమ పథకాల కోసం దాదాపు రూ.34వేల కోట్లు మళ్లించారన్నారు. నామినేటెడ్ పదవులు ఎక్కువ శాతం రెడ్డి సామాజికవర్గానికి చెందిన వారికే కేటాయించారన్నారు. బీసీలకు ప్రాధాన్యత లేదన్నారు. వక్ఫ్‌బోర్డుకు చెందిన 30వేల ఎకరాల భూమిని కబ్జా చేశారన్నారు. దీని విలువ సుమారు రూ.50వేల కోట్లు ఉంటుందన్నారు. టీడీపీ హయాం లో బీసీలకు స్వయం ఉపాధి రుణాలు, చేతివృత్తుదారులకు ఆదరణ పథకం కింద 90శాతం రాయితీపై పరికరాలు అందజేశారన్నారు. కీలకమైన పంచా యతీ రాజ్ వ్యవస్థను ప్రక్షాళన చేసే బాధ్యతలను తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందని తెలిపారు.

## యువకుడు ఆత్మహత్య దర్యాప్తు చేస్తున్న పోలీసులు

ముద్దనూరు, జనవరి 6, ప్రభాతవార్త

మండల పరిధిలోని నల్లబల్లె వంక సమీపంలో పురుగుల మందుతాగి యువ కుడు ఆత్యహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. సీఐ నరేష్‌బాబు వివరాల మేరకు తాడిపత్రి మండలం కొండేపల్లి గ్రామానికిచెందిన శీలం రాజు (25) కు అయిదు నెలల ముందు వెళ్లి అయి స్థానిక కొత్తకోట వీధిలో అత్తగారి ఇంటిలోనే నివాసం ఉంటున్నట్లు సమాచారం. ఇంటి నుండి బయటికి వెలుతున్నానని చెప్పి పురుగుల మందు తాగి నల్లబల్లె వంకలో స్పృహతప్పి ఉన్న వ్యక్తిని బంధువులు ప్రైవేటు వాహణంలో కడప సర్వజన వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మరణించినట్లు సీఐ నరేష్‌బాబు తెలిపారు. ఆత్మహత్యకు గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

## నేడు విద్యార్థులకు పోటీలు

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 6, ప్రభాతవార్త

స్థానిక టిబి రోడ్డులోని అనిబిసెంట్ పురపాలక ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఉన్న జిల్లా గ్రంధాలయంలో వేమన సేవాసమితి వారి ఆధ్వర్యంలో ఆదివారం 6,7,8 తరగదులకు పద్యపఠన, 9, 10తరగతులకు చిత్రలేఖన, ఇంటర్మీడియట్ విద్యార్థులకు వకృత్వ పోటీలు నిర్వహిస్తున్నట్లు సమితి అధ్యక్షులు మురికూటి సూర్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి గజ్జల వెంకటేశ్వరరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. విజేతలకు జనవరి 19 వేమన జయంతి రోజు బహుమతులు అందచేస్తామన్నారు.

## గురకుల బాలికల పాఠశాలకు రూ.10లక్షలు విరాళం

రాజుపాళెం, జనవరి06, ప్రభాతవార్త

మండల పరిధిలోని వెల్లాలలోని బాలయోగి బాలికల గురుకుల పాఠశాల కళాశాలకు శానిటేషన్ మరమత్తులకు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి రూ.10 లక్షలునిధులు విరాళం ప్రకటించారు. శనివారం పాఠశాల విద్యార్థీనీలకు ట్యాబ్‌లు పంపిణి కార్యక్రమంనకు ముఖ్య అథిధిగా హాజరై ఎమ్మెల్యే విద్యార్థీనీలకు ట్యాబ్‌లు పంఫిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో మరుగు దొడ్ల మరమత్తులకు, మురుగు నీరు సరఫరా పైపుల మరమత్తులకు సొంత నిధులు రూ. 10 లక్షలు ప్రకటించారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యురాలు అంజనీ కుమారి, సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి, ఎంపిపి సలోమి, రాజారాంరెడ్డి ప్రిన్సిపల్ తులశమ్మ పాల్గొన్నారు.

## అంగన్వాడీలపై అక్కసు ఎందుకు?

ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 6, ప్రభాతవార్త

వేతనాలు పెంచాలంటూ సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలపై ఎస్మా చట్టం ప్రయోగిస్తూ ప్రభుత్వం వారిపై తన అక్కసును చూపిస్తోందని ఉపా ధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీని వాసులరెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న అంగన్వాడి కార్యకర్తలపై ఎస్మా ప్రయోగించడం పిచ్చుకపై బ్రహ్మాస్త్రం వేసేలా ఉందన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు పాదయాత్ర సంధర్భంగా తాను అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడీలు వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారని ఆయన గుర్తుచేశారు. నేను విన్నాను-నేను ఉన్నాను అని మహిళల సమస్యలపై స్పందించి ముఖ్యమంత్రి వారి సమస్యలను ఎస్ 'అమ్మ' అని విని పరిష్కరించకుండ ఎస్మా ప్రయోగిస్తూ వారిపై దాడి చేయడం అన్యాయ మన్నారు. ఇప్పటికైన ఎస్మా చట్టాన్ని ఎత్తివేసి వారి డిమాండ్లను, సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు.

**డాక్యుమెంట్ పోయినవి**

రూపరాజు మధుసూదన్‌రావు, తండ్రి ఆర్.వి. కొండయ్య, డోర్.నెం. 10-1-436, సురేంద్రనగర్, బద్వేల్. కడప జిల్లా. ఏపీ మా ఇంటి రిజిష్టర్ డాక్యుమెంటు నెం. 1720/1/2004 28-10-2004 మా ఇంటి నుండి బద్వేలు నాలుగు రోడ్ల కూడలి వద్దకు వెళ్తుండగా డాక్యుమెంట్ పోయినవి. దొరికిన వారు పై అడ్రస్‌కు తెలుపగలరు.

# టిడిపిచే వైభవంగా చండీహోమం



**మదనపల్లె, జనవరి 6 ప్రభాతవార్త :**

పట్టణంలోని ఎన్‌వీఆర్ కళ్యాణ మండపంలో తంబళ్లపల్లె నియోజకవర్గానికి చెందిన టిడిపి నాయకులు కట్టా దొరస్వామినాయుడు ఆధ్వర్యంలో శనివారం చండీహోమం వైభవంగా జరిగింది. నారా చంద్రబాబునాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని ఆయన శ్రీదశమహావిద్య సమేత మహారాజశ్యామల చండీహోమం నిర్వహించారు. రాజంపేట పార్లమెంటరీ నాయకులు చమర్తి జగన్‌మోహన్ రాజు, తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్, టౌన్‌బ్యాంకు మాజీ ఛైర్మెన్ నాదేళ్ళ విద్యాసాగర్, సీడ్ మల్లికార్జుననాయుడు, పఠాన్‌ఖాదర్‌ఖాన్, దొరస్వామినాయుడు, చండీహోమంలో పాల్గొన్నారు. మదనపల్లె, తంబళ్ళపల్లె నియోజకవర్గంలోని తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు హోమంలో పాల్గొని మళ్ళీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గెలిపొంది అధికారంలోకి రావాలని పూజలు చేశారు. మూడు రోజులు పాటు చండీహోమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

# మంత్రిని కలసిన సర్పంచ్, నాయకులు

**మదనపల్లె, జనవరి 6 ప్రభాతవార్త :**



రాష్ట్ర అటవీ, విద్యుత్, భూగర్భగనుల శాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని శనివారం కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి, మల్లయ్యకొండ మాజీ ఛైర్మెన్ కనుగొండ మద్దిరెడ్డి, కువైట్ మాధవరెడ్డి, బిఎస్‌పి నాయకులు పునిత్‌లు కలిశారు. తిరుపతిలోని మంత్రి నివాసంలో కలసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మంత్రి దృష్టికి పలు విషయాలను విన్నవించారు. రానున్న ఎన్నికల్లో అందరూ ఐక్యంగా పనిచేసి వైకాపాను గెలిపించి మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని మంత్రి వారికి సూచించారు.

# నాలుగురోజుకు చేరిన కార్మికుల సమ్మె

**టిడిపి రాష్ట్ర అధ్యక్షులు సంఘీభావం**

**మదనపల్లె, జనవరి 6 ప్రభాతవార్త :**



సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కార్యాలయం వద్ద చేపడుతున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమ్మె శనివారానికి నాల్గువరోజు చేరింది. నాలుగు రోజులుగా కార్మికులు సమ్మె చేపడుతుండడంతో పట్టణంలో పారిశుద్ధ్యం అధ్వాన్నంగా ఉంది. కార్మికుల సమ్మెకు తెలుగుదేశం పార్టీ తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు సమ్మెలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పారిశుద్ధ్యం కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వానికి రోజులు దగ్గర పడుతున్నాయన్నారు. ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో బుద్ది చెప్పాలన్నారు. సిఐటియు జిల్లా నాయకులు శర్మా, సురేష్ కుమార్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మురళి, పట్టణ కార్యదర్శి తిరుమల, కార్యవర్గసభ్యులు దేవా, నాయకులు నాగరాజు, వృద్వి, వరప్రసాద్, ఇంద్రాణి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలపై ఎస్మాను ఉపసంహరించుకోవాలి

**మదనపల్లె, జనవరి 6 ప్రభాతవార్త :**

అంగన్‌వాడీల సమ్మెపై ఎస్మాను ప్రయోగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జిఓనెంబర్ 2ను జారీ చేయడాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, ఏఐటియుసి జిల్లా ప్రధానకార్యదర్శి సాంబశివలు ఖండించారు. శనివారం వారు విలేకర్లతో మాట్లాడుతూ జీఓను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. అంగన్‌వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించి న్యాయం చేయాలన్నారు. అంగన్‌వాడీలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకపోతే ప్రభుత్వానికి బుద్ది చెపుతారన్నారు. అంగన్‌వాడీలను ఇబ్బంది పెట్టిన ఏ ప్రభుత్వం నిలబడలేదని తెలిపారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి**

**మదనపల్లె, జనవరి 6 ప్రభాతవార్త :**



పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారన్నారని మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని 28, 23వ వార్డుల్లోని వృద్దులకు, వికలాంగులకు ఆమె పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అవ్వాతాతలకు పెంచిన రూ.3వేల పెన్షన్ ఇవ్వడం జరుగుతోందన్నారు. జనవరి నెల నుంచి దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపిలో అవ్వాతాతలకు మూడువేల రుపాయలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటూ ప్రజలు మళ్లీ వైకాపాను ఆదరించి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలన్నారు. అర్హులుగా ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. నాలుగురోజులు పాటు జరిగే పెన్షన్ల పంపిణీ వారోత్సవాల్లో అందరికి పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు గిరిజాసాయిశేఖర్‌రెడ్డి, ప్రసాద్, మోబీనా, రజని, వైకాపా నాయకులు సాయిశేఖర్‌రెడ్డి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# 24న బహిరంగసభను జయప్రదం చేయండి

**మీడియా సమావేశంలో టిడిపి శ్రేణులు**



**పీలేరు, జనవరి 6 ప్రభాతవార్త:**

అన్నమయ్య జిల్లా పీలేరు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేపట్టిన రా కదలిరా కార్యక్రమంలో భాగంగా ఈనెల 24న పీలేరులో బహిరంగసభ నిర్వహిస్తున్నట్లు టిడిపి శ్రేణులు తెలిపారు. రాజంపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి కొలపల్లె బాబురెడ్డి, మండల అధ్యక్షులు వారణాసి శ్రీకాంత్‌రెడ్డి, మండల అధ్యక్షులు అమరనాథ్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్టంలో వైకాపా ప్రభుత్వంలో వివిధ రకాల వారీగా మోసోయిన ప్రజలకు టిడిపి ప్రవేశెపెట్టిన సంక్షేమ పథకాలతో పూర్వ వైబవం రానున్నదని తెలిపారు. కార్యక్రమంలో దళవాయి సురేష్‌కుమార్‌రెడ్డి, పసుపులేటి లక్ష్మీకర, మైనార్టీ నాయకులు షాకత్, చాను. శ్రీనాథ్, వెంకటరమణ, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి పెద్దపీట వేయాలి

**నేడు కొండా నరేంద్రచే రైతులకు శిక్షణా శిబిరం**

**ములకలచెరువు, జనవరి 6 ప్రభాతవార్త :**




ప్రపంచంలో ఇతర అభివృద్ధి దేశాలతో పోలిస్తే వినూత్న వ్యవసాయ పద్ధతులను అవలంభించడంలో మన దేశం కొంత వెనుకబడి ఉందని, అభ్యుదయ రైతు, వంద ఎకరాలన్లో వివిధ రకాల విభిన్న పంటలు సహజ పద్దతిలో సాగు చేస్తున్నట్లు ఎన్నానరై కొండా నరేంద్ర పేర్కొన్నారు. తంబళ్ళపల్లె నియోజకవర్గం పిటిఎం మండలంలోని మడమూరు వద్ద కొండా నరేంద్ర తన పామ్స్ వద్ద ఆదివారం నియోజకవర్గ స్థాయి రైతు శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నారు. సుమారు 10వేల మంది రైతులు వచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా కొండా నరేంద్ర మాట్లాడుతూ వ్యాధుల ప్రబలడానికి పోషక విలువలు లేని ఆహారమే ప్రధాన కారణమన్నారు. పొరుగున ఉన్న చైనా, తైవాన్, ఇజ్రాయిల్, జపాన్, కొరియా వంటి దేశ్యాలు వ్యవసాయ రంగంలో నూతన పరిశోదనలు ద్వారా పంటల దిగుబడి పెంచడమే కాక వ్యవసాయాన్ని లాభసాటి వ్యాపారంగా మార్చుకొంటున్నాయన్నారు. ఇక్కడ మాత్రం వ్యవసాయ పరిశోదనలలో ఆశించిన నూతన ఆవిష్కరణలు రావడం లేదన్నారు. మార్కెటింగ్ వ్యవస్థ ఆధునీకరణ లేదన్నారు. ఏ సమయంలో ఏ పంటకు గిట్టుబాటు ధర వస్తుందో ముందుగా చెప్పే యంత్రాంగం లేదన్నారు. ఆదివారం తాను ఏర్పాటు చేసిన రైతు శిక్షణ శిబిరంలో ప్రముఖ సైంటిస్టులు, ఉన్నతాధికారులు ముఖ్య అతిధులుగా హాజరనై అవగాహన కల్పిస్తారన్నారు. ఈ అవకాశాన్ని రైతాంగం వినియోగించుకోవాలని కోరారు. రైతు శిక్షణ శిబిరానికి పెద్ద ఎత్తున వివిధ గ్రామాల నుంచి తరలి రావాలని కోరారు.

# ప్రతి ఇంటా పించన్ల పండగ

**ములకలచెరువు, జనవరి 6 ప్రభాతవార్త :**

సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పించన్లను అందజేసి అవ్వాతాతల కళ్ళల్లో ఆనందాన్ని చూస్తున్నామని మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. సోంపల్లి పంచాయితీలో పెంచిన పెన్షన్లను లబ్దిదారులకు ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి ఆదేశాల ప్రకారం అందచేశారు. ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా ఏపిలో రనూ.3వేలు పించన్లు మాట ప్రకారం ఇచ్చిన ఘనత సిఎంకే దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో వైఎస్‌ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# వృత్తి నపుణ్యంతోనే ఆర్థికాభివృద్ది

**రామసముద్రం, జనవరి 6 ప్రభాతవార్త :**

వృత్తినైపుణ్యంతో ఆర్థికాభివృద్ది సాధించేందుకు శిక్షణా తరగతులు ఎంతో ఉపయోగపడుతాయని వెలుగు సమాఖ్య డిపిఎం రూతు తదెలిపారు. మండల కేంద్రంలోని శ్రీశక్తి భవనప్‌లో సిఆర్‌పివిఓనలతో శనివారం ఏర్పాటు చేసిన లక్‌పతి దీదీ శిక్షణా తరగతులను ఆమె పరిశీలించారు. ఈ శిక్షణా తరగతుల్లో మెకుకవలు, మహిళలు వివరించి వారి ఆర్తిక తోడ్పాటుకు పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం సుబ్రమణ్యం పాల్గొన్నారు.

# పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే

**రామసముద్రం, జనవరి 6 ప్రభాతవార్త :**



రామసముద్రం మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ జనార్ధనస్వామి ఆలయ ఆవరణంలో శనివారం వైఎస్ఆర్ పెన్షన్ల పెంపు బహిరంగసభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే నవాజ్‌బాషా మాట్లాడుతూ మండలంలోని 6543 పెన్షన్లు వచ్చేవని ప్రస్తుతం 6648గా ఇస్తున్నట్లు పేర్కొన్నారు. నూతనంగా 136 పెన్షన్లు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి పెన్షన్లను రూ.3వేలకు పెంచి ఇచ్చారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిపి కుసుమకుమారి, రామచంద్రారెడ్డి, రమణారెడ్డి, గంగాదర్‌నాయుడు, నందకిషోర్‌రెడ్డి, కేశవరెడ్డి, బాలాజి,నాగరాజస్వామి అధికారులు, తహశీల్దార్ దైవరాజన్,ఎస్ఐ చంద్రశేఖర్,ఏపిఓ గౌరీశంకర్ పాల్గొన్నారు.

# చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు

**డాక్టర్ చంద్రశేఖర్**

**పీలేరు, జనవరి 6 ప్రభాతవార్త :**



చిన్నారులకు ఆరోగ్య సమస్యలపై పరీక్షలు డాక్టర్ చంద్రశేఖర్ శనివారం నిర్వహించారు. స్థానిక పిహెచ్‌సి తలపుల పరిధిలోని మొరవవడ్డిపల్లె అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు డాక్టర్ చంద్రశేఖర్‌చే ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్బంగా డాక్టర్ మాట్లాడుతఊ పిల్లలు తరచూ వ్యాదులకు గురికావడం, జరుగుతోందని దీనిపై అవగాహన కోసమే చిన్నారుల తల్లిదండ్రులకు, అంగన్‌వాడీ కార్యకర్తల సంరక్షణలో పిల్లల శారీరక మానసకి ఎదుగుదలకు దోహదం చేసేలా ఉండాలని తెలిపారు. చిన్నారులకు దంత, చెవి, ముక్కు, గొంతు, కండ్లు వంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో హెచ్‌ఈ కొండయ్య, ఏఎన్ఎం రేణుక, సిహెచ్‌ఓ రాజేశ్వరి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాదేండ్ల మనోహర్‌ను కలిసిన జనసేన నాయకులు

**మదనపల్లె, జనవరి 6 ప్రభాతవార్త:**



జనసేన పిఏసి ఛైర్మెన్ నాదేండ్ల మనోహర్‌ను మంగళగిరి పార్టీ కార్యాలయంలో శనివారం మదనపల్లె జనసేన ఉమ్మడి చిత్తూరుజిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత, మదనపల్లె జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు మర్యాదపూర్వకంగా కలిశారు. మదనపల్లె నియోజకవర్గ రాజకీయ విషయాలను, జనసేన ఉమ్మడి కార్యాచరణపై చర్చించడం జరిగింది. ఆయనను కలిసిన వారిలో మదనపల్లె సీనియర్ నాయకులు హరిప్రసాద్, యువ నాయకులు శ్రీరామ హరిహరణ్‌లు కలరు.

## 18లోపు లొంగిపోవాలని ముద్దాయికి అరెస్ట్ వారెంటు జారీ

**మైదుకూరు జనవరి 6, ప్రభాత వార్త :**



మైదుకూరు అర్బన్ పోలీస్ స్టేషన్‌లో నమోదు కాబడిన క్రైం నెంబరు 190కి సంబంధించి 2011లోని యస్.సి నెంబరు 47/2014 యు/సెక్షన్ 302,201,379,34 ఐపిసి కేసులోని ముద్దాయి అయిన కడప జిల్లా, కాశీనాయన మండలం,శాంతానగర్‌కు చెందిన చెంచుల విజయకుమూర్ పైన ప్రొద్దుటూరు అదనపు జిల్లా కోర్టు జడ్జి ముద్దాయి చెంచుల విజయకుమార్ పై క్రైం నందు కోర్టుకు హాజరు కానందున శుక్రవారం నాన్ బెయిలబుల్ వారెంటు (అరెస్టు వారెంటు) జారీ చేశారని అర్బన్ ఎస్సై ఘన మద్దులేటి తెలిపారు.కావున చెంచుల విజయకుమార్ ఈనెల 18వ తేది లోపల మైదుకూరు పోలీస్టేషన్ నందు గానీ లేదా ప్రొద్దుటూరు కోర్టు ఎదుట గాని హాజరు కావలసినదిగా వారు ఆదేశించారు.హాజరు కాని యెడల కోర్టు వారు తీసుకోను చట్టపరమైన చర్యలకు పూర్తి బాధ్యత వహించవలసినదిగా తెలియజేశారు.

# గ్రామీణ ఆణిముత్యాలను దేశానికి అందిద్దాం

**– వైకాపా మండల కన్వీనరు కె. చంద్ర ఓబుళరెడ్డి**

**వేంపల్లె, జనవరి 6, ప్రభాతవార్త ః**



గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికి తీసి దేశానికి అందించాలనే గొప్ప సంకల్పంతో సీఎం జగన్ ఆడుదాం.. ఆంధ్ర క్రీడాపోటీలను ప్రారంభించినట్లు వేంపల్లె మండల వైకాపా కన్వీనరు చంద్ర ఓబుళరెడ్డి అన్నారు. వేంపల్లెలోని జడ్పీ క్రీడా మైదానంలో శనివారం గ్రామస్థాయిలో ప్రతిభచ చూపిన క్రీడాకారులకు క్రీడాసామాగ్రి కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15ఏళ్ల పైబడిన వారిని క్రీడల్లో భాగస్వామ్యం చేయడం ద్వారా శారీరక, మానసిక దృఢత్వం, ఆనందాన్ని సొంతం చేసుకోవడం, క్రీడా సంస్కృతి విస్తృతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆడుదాం.. ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మిగాయత్రి, వైస్ ఎంపీపీ బాబాషరీఫ్, మండల స్పెషల్ ఆఫీసర్ రవీంద్రనాథ్‌రెడ్డి, ఎంపీడీవో దివిజ సంపతి, ఈవోఆర్డీ మల్లికార్జునరెడ్డి, హెచ్ఎం శివమునెమ్మ, పీడీ రాజశేఖర్, ఎంపీటీసీలు కటిక చంద్రశేఖర్, మణిగోపాల్‌రెడ్డి, రాజ్‌కుమార్, హబీబుల్లా, కొండయ్య, పఠాన్ రహంతుల్లా, బ్రహ్మయ్య, వార్డు సభ్యులు నరసింహగౌడ్, గణేష్, బికారి, బాబయ్య, సునీల్, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బంగారు ప్రమాణాలపై అవగాహన కలిగి ఉండాలి

**పులివెందుల రూరల్, జనవరి 6, ప్రభాతవార్త ః**



బ్యాంకులలో బంగారు పరిశీలన ప్రమాణ పరిజ్ఞానం కలిగిన వారిని మాత్రమే అప్రైజర్లుగా నియమించుకోవాలని బంగారు స్వర్ణకార వ్యాపర సంఘం అధ్యక్షుడు పట్టాభిరామయ్య, ఉపాధ్యక్షుడు దక్షిణామూరిత , సెక్రెటరీ రామ్మోహన్, రమణ, నవీన్, అమర్‌లు అన్నారు. శనివారం వారు విలేకర్లతో మాట్లాడుతూ బ్యాంకులలో రైతులు, కస్టమర్లు పెట్టే బంగారాన్ని తనిఖీ చేసే అప్రైజర్లకు పూర్తి అవగాహన లేదన్నారు. ఒరిజినల్ బంగారిన్న కూడా నకిలీ బంగారు అని చెబుతున్నారన్నారు. ఒక ఖాతాదారునికి తక్షణమే డబ్బు కట్టాలని బ్యాంకర్లు ఆదేశించిన సంఘటనలు చోటు చేసుకోవడంతో వెలుగులోకి వచ్చిన ఉదంతాలపై వారు మాట్లాడారు. రెండేళ్లుగా బ్యాంకులో తనఖా పెట్టిన బంగారు వస్తువులను ఆడిట్ సమయంలో ఒరిజినల్ కాదని చెప్పడంతో ఆ వ్యక్తి దుకాణం వద్దకు వెళ్లి యజమానిని నిలదీశాడని, దీంతో బ్యాంకు వద్దకు వెళ్లి పరీక్షలు నిర్వహించి ఒరిజినల్ బంగారు అని నిరూపిచడం జరిగిందన్నారు. ఇప్పటికైనా బ్యాంకులలో పనిచేసే అప్రైజర్లు యూనియన్ వద్ద నియామకపత్రం తీసుకుని రావాలని బ్యాంకర్లు అప్రైజర్లకు తెలపాలని సూచించారు.

# పులివెందుల మున్సిపాలిటీకి స్వచ్ఛసర్వేక్షణ్ అవార్డు

**– రెండోసారి అవార్డు రావడం సంతోషకరం**

**పులివెందుల, జనవరి 6, ప్రభాతవార్త ః**

పులివెందుల మున్సిపాలిటీకి స్వచ్ఛసర్వేక్షణ్ అవార్డు దక్కింది. లక్షలోపు జనాభా కలిగిన పులివెందుల మున్సిపాలిటీకి వరుసగా రెండోసారి స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా కౌన్సిల్ సభ్యులు మాట్లాడుతూ పులివెందులలో విశాలమైన రోడ్లు, పార్కులు, పరిశుభ్రత విషయంలో అవార్డు దక్కడం గర్వకారణంగా ఉందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిల కృషి మరువలేనిదన్నారు. పులివెందులను పరిశుభ్రంగా ఉంచడంలో తోడ్పడిన ప్రజలకు, పారిశుద్ధ్య సిబ్బందికి ప్రతిఒక్కరికీ కౌన్సిల్ సభ్యులు అభినందనలు తెలిపారు. పులివెందులను ప్రపంచ స్థాయిలోనే అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దుతామని వారు తెలిపారు.

## ఒలంపియాడ్‌లో శ్రీ చైతన్య విద్యార్థులు ప్రభంజనం

**మదనపల్లెక్రైం, జనవరి 6 ప్రభాతవార్త :**



దేశ వ్యాప్తంగా నిర్వహించిన ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ (ఐఎన్‌టిఎస్‌ఓ) ఒలంపియాడ్ లెవల్-1లో పట్టణంలోని శ్రీచైతన్య టెక్నా పాఠశాల మొదటిశాఖకు చెందిన విద్యార్థులు ప్రభంజనాన్ని సృష్టించినట్లు ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇందులో ఏటిఎస్‌ఓ విభాగంనుంచి 20మంది, ఈటిఎస్‌ఓ నుంచి 51మంది, జిటిఎస్‌ఓ విభాగం నుంచి 56మంది, ఎంటిఎస్‌ఓ విభాగం నుంచి 65మంది, ఎస్‌టిఎస్‌ఓ విభాగం నుంచి 46మంది విద్యార్థులు 238మంది మొత్తం రెండవ లెవల్‌కు అర్హత సాధించినట్లు పేర్కొన్నారు. ఐఎన్‌టిఎస్‌ఓ లెవల్-2కి అర్హత సాధించిన విద్యార్థులను సంస్థ ఏజిఎం సురేష్, ప్రిన్సిపాల్ విజయలక్ష్మిలు అభినందించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ రఘు, డీన్ అనీల్, సి.బ్యాచ్ ఇన్‌చార్జ్ వెంకటేష్, ఒలంపియాడ్ ఇన్‌చార్జ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం పట్టివేత - ఒకరి అరెస్టు

**కలకడ,జనవరి6ప్రభాతవార్త**

మండల పరిదిలో అక్రమ మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్సై తిప్పేస్వామి తెలిపారు. కదిరాయచెరువుకు చెందిన జక్కల సుధాకర్ అనే వ్యక్తి చిన్న దుకానం పెట్టుకుని వ్యాపారం చేస్తున్నాడు. ఇందులో బాగంగా మద్యం అక్రమంగా నిలువ చేసి విక్రయిస్తున్నట్లు సమాచారం అందింది. దానితో దాడి చేసి వెతకగా దుకానం సమీపంలో చెట్ల కింద భూమిలో దాచి ఉంచిన మద్యం సీసాలుని స్వాదీనం చేసుకుని అతన్నిఅరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## రా..కదలిరాతో వైసీపీ పునాదులు కదులుతున్నాయి

**పీలేరు,జనవరి6ప్రబాతవార్త**




రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు చేపట్టిన రా..కదలిరా కార్యక్రమంతో రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ పునాదులు కదులుతున్నాయని రాజంపేట పార్లమెంటు నియోజకవర్గ అధికార ప్రతినిధి కోటపల్లె బాబురెడ్డి,పీలేరు మండల తెదేపా అధ్యక్షుడు వారనాసి శ్రీకాంత్‌రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు అమరనాథరెడ్డిలు విమర్శించారు. శనివారం స్థానిక తెదేపా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో రంగాల వారీగా మోసపోయిన ప్రజలకు తెలుగుదేశం పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమపథకాలతోపూర్వ వైభవం రానుందని తెలిపారు.రాష్ట్ర బీసీ కార్యదర్శి పురం రామ్మూర్తి, విజయకుమార్‌లు మాట్లాడుతూ బీసీలు ఐకమత్యంగా ఉండి టిడిపిని బలోపేతం దిశగా తీసుకుపోవాలని కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే బీసీలకు ప్రత్యేక చట్టం,కోల్పోయిన రిజర్వేషన్లు,సంక్షేమపథకాల పునరుద్ద రించడానికి పార్టీ శ్రీకారం చుడుతుందని చెప్పారు. సమావేశంలో పీలేరు పట్టణ తెదేపా అధ్యక్షుడు దళవాయి సురేష్‌కుమార్‌రెడ్డి,మండల ప్రదానకార్యదర్శి పసుపులేటి లక్ష్మీకర,మైనారిటి నాయకులు షౌఖత్, చాను,రమణారెడ్డి,అబీద్,పవన్ కుమార్ రెడ్డి, మహమ్మద్‌పీదర్, షరీఫ్, రెడ్డిముని, సామియానా జయచంద్రారెడ్డి, ఎర్రగుం ట్లపల్లె అమరనాధరెడ్డి, కేజీవీన్ రెడ్డి, భాసా, ఖాజాపీర్, నగిరిమడుగు సుబాష్, రహంతుల్లా,క్రాంఇ,హనీస్, చంద్రయ్య,శ్రీనివాసులు, ఫర్హాద్,శ్రీనాద్ ,వెంకటరమణనాయక్ పాల్గొన్నారు.

# నేడు సంజీవరాయ పొంగళ్లు

**పుల్లంపేట, జనవరి 6 ప్రభాతవార్త**

పుల్లంపేట మండలం తిప్పాయపల్లె గ్రామంలో నేడు సంజీవరాయ పొంగళ్లను గ్రామస్థులు నిర్వహించనున్నారు. దశాబ్దాల కాలం నుంచే తిప్పాయపల్లెలో ఈ సంజీవరాయ పొంగళ్ల కార్యక్రమాన్ని సంక్రాంతి పండుగకు ముందు వచ్చే ఆదివారంనాడు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఈ సంజీవరాయ పొంగళ్ల కార్యక్రమంలో ఆ గ్రామానికి చెందిన పలు ప్రాంతాల్లో నివాసం ఉంటున్నవారందరూ తిప్పాయపల్లెకు చేరుకుని పొంగళ్ల కార్యక్రమాన్ని వైభవంగా జరుపుకుంటారు. ఈ సంజీవరాయ పొంగళ్ల కార్యక్రమంలో పురుషులు మాత్రమే పాల్గొనడం, పొంగళ్లను నిర్వహించడం జరగడం ఇక్కడ విశేషం.

# వైసీపీ అరాచకాలకు స్వస్తి చెప్పాలి

**బద్వేలు , జనవరి 6 (ప్రభాతవార్త ):**



వైసీపీ ప్రభుత్వం వారు అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాలలో అరాచకాలే తప్ప రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేదని బద్వేలు టీడీపీ నాయకులు బొజ్జా రోశన్న అన్నారు. కార్యకర్తలతో సమావేశమైన రోశన్న మాట్లాడుతూ వైసీపీ అరాచక పాలనకు స్వస్తి పలికి ఈ సైకో పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడేందుకు ప్రతి ఒక ౖరూ కదిలి రావాలని పిలుపునిచ్చారు. రా కదలిరా కార్యక్రమం ద్వారా ప్రజలను చైతన్య పరచాలని రా ష్ట్రాన్ని, ప్రజలను జగన్ ఎలా మోసం చేశారో వివరించాలని తెలిపారు. కులాల పేరుతో ప్రజలను విడగొట్టి మళ్లి ముఖ్యమంత్రి కావాలని చూస్తున్నారని అక్క చెల్లెలకు ప్రభుత్వంలో భద్రత లేకుండాపోయిందన్నారు. బీసీ,ఎస్సీ,ఎస్టీలు దగా పడ్డారని లా అండ్ ఆర్డర్ గాడి తప్పిందని దీనిని సరైనమార్గంలో నడిపించాలంటే చందబ్రాబు సీఎం కావాలన్నారు. చంద్రబాబు నాయుడు అన్ని పార్లమెంటు నియోజకవర్గాలలో తిరుగుతూ సైకోగా వ్యవహరిస్తున్న తీరును ప్రజలకు వివరిస్తున్నారన్నారు. తెలుగుదేశం విడుదల చేసిన మేనిఫెస్టో ద్వారా రాష్ట్రంలో ప్రతి వర్గానికి న్యాయం జరుగుతుందన్నారు. ఇప్పటికే రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని, రాబోయేరోజులలో ఈ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని,ఈ ఎన్నికలను టీడీపీ ప్రతిష్టాత్మకంగా తీసుకుని ముందుకు సాగుతుందని ప్రజల మద్ధతు టీడీపీకి ఉందన్నారు.

## అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపుతాం

**– డీఎస్పీ కేశప్ప**

**తంబళ్లపల్లె, జనవరి 6, ప్రభాతవార్త:**



ఎన్నికలు సమీపిస్తున్న వేళ అసాంఘిక కార్యక్రమాలు చేపట్టే వారిపై ఉపేక్షించేది లేదని నివారణకు ఉక్కు పాదం మోపుతామని మదనపల్లి డీఎస్పీ కేశప్ప తెలిపారు. శనివారం ఆయన తంబళ్లపల్లె పీఎస్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం ఆయన స్టేషన్‌లోని రికార్డులు పరిశీలించి సిబ్బందికి సూచనలు, సలహాలు చేశారు. మండలంలో ఈ మధ్య పోలీసులు చేపట్టిన నాటుసారా, జూద గృహాలపై దాడులు, కేసుల పరిష్కారంపై చూపిన చొరవపై ఎస్సై లోకేష్ రెడ్డితో పాటు సిబ్బందిని ప్రశంసించారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమస్యాత్మక గ్రామాల్లో ప్రజల్లో చైతన్య తెచ్చి అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండేలా చర్యలు చేపట్టి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి కృషి చేయనున్నట్లు చెప్పారు. ఆయన వెంట ఎస్సై లోకేష్‌రెడ్డి, ఏఎస్సై రెడ్డప్ప నాయక్, హెడ్ కానిస్టేబుళ్ల శంకర, రవి నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి రైతు శిక్షణా సదస్సుకు తరలిరండి : కొండా నరేంద్ర

**తంబళ్లపల్లె, జనవరి 6, ప్రభాతవార్త:**

దేశానికి రైతే రాజు. అలాంటి రైతు నేడు వరుస పంట నష్టాలతో కుదేలవుతున్నారని వారు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలని ఎన్నారై ప్రముఖ పారిశ్రామికవేత్త కొండా నరేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం రైతు అవగాహన సదస్సు చేపడుతున్నట్లు తెలిపారు. రైతులు నూతన వ్యవసాయ పద్ధతులు, సేంద్రియ వ్యవసాయం, భూసార పరీక్షలు, పండించాల్సిన పంటలు, హార్టికల్చర్, సిరికల్చర్ పంటలతో పాటు కూరగాయల వ్యవసాయంపై అవగాహన కల్పించడం జరుగుతుందని ఆరు మండ లాల నుంచి రైతులు వ్యవసాయ కూలీలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

# కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి పథకాలే ప్రజలకు శ్రీరామరక్ష

**– బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిలోకేష్**

**తంబళ్లపల్లె, జనవరి 6, ప్రభాతవార్త:**



సామాన్య నిరుపేద ప్రజలకు కేంద్ర ప్రభుత్వం నుంచి మంజూరైన అభివృద్ధి, సంక్షేమ పథకాలే వారికి శ్రీరామరక్షగా నిలిచాయని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ తెలిపారు. శనివారం తంబళ్లపల్లెలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి రేషన్ బియ్యం, వంటగ్యాస్, రైతులబంధు, ఎరువులు, విత్తనాలు, జల జీవన్ మిషన్ ద్వారా పథకాలు ప్రదాని మోదీ సహకారంతో అందుతున్నాయన్నారు. నిరుద్యోగ యువత, మహిళలకు సబ్సిడీ రుణాలు, కూలీలకు ఉపాధితో పనులు, భూగర్భ జలాల పెంపునకు వాటర్‌షెడ్లు, ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. అనంతరం అభివృద్ధి క్యాలెండరు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేంద్రనాథ్, ఎంఈవోలు త్యాగరాజు, నాగసుబ్బరాయుడు, ఏఈలు అశోక్, హరినాథ్, ఏపీవో అంజనప్ప, కోఆర్డినేటర్ మనోహర్‌గౌడ్, బీజేపీ మండల అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శంకర్‌రెడ్డి, మగ్గాల లక్ష్మయ్య, సుబ్బయ్య, కార్యదర్శి నరసింహులు, సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## అవ్వా తాతలకు గౌరవాన్ని పెంచుతున్న సిఎం

**పుల్లంపేట, జనవరి 6 ప్రభాతవార్త**



కుటుంబంలో అవ్వా తాతల గౌరవాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెంపొదిస్తున్నారని రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. పుల్లంపేట ఎండిఒ కార్యాలయ సభాభవనంలో వైఎస్ఆర్ పెన్షన్ కానుక ప్రారంభిస్తున్న సందర్భంలో ఆయన ప్రసంగిస్తూ వైఎస్ఆర్ పెన్షన్ కానుక ద్వారా అవ్వా తాతల ముందస్తు సంక్రాంతి పండుగ జరుపుకుంటున్నారని పేర్కొన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి సంవత్సరం పెన్షన్ పెంచుతూ రావడం వల్ల ఆయా కుటుంబాల్లో అవ్వా తాతల గౌరవం పెరిగిపోతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఇష్టమైన వారు అవ్వా తాతలు అని ఆయన వివరించారు. గత ప్రభుత్వాలు అవ్వాతాతలకు ఇచ్చే పెన్షన్‌ను వేరొకరికి పెంచాలంటే ఇస్తున్నవారిలో ఎవరో ఒకరు చనిపోతేనే కొత్తవారికి ఇచ్చేవారని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు.అనంతయ్య గారిపల్లెకు చెందిన వైఎస్ఆర్‌సిపి నాయకులు కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన హామీల్లో 90 శాతం హామీలను నెరవేర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుం దన్నారు. ఈ సందర్భంగా ఓ మహిళ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ జగనన్న పెన్షన్ పెంచడం సంక్రాంతి పండుగ అని, జగనన్న మా అన్న అంటూ సమా వేశంలో తన ప్రసంగాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమం పుల్లంపేట మండల ఎండిఒ రఘురాం ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో వైఎస్ఆర్‌సిపి సీనియర్ నేత కొల్లం గంగిరెడ్డి, రాష్ట్ర టూరిజం డైరెక్టర్ వత్తలూరు సాయికిషో ర్‌రెడ్డి, రాష్ట్ర ఎస్‌సి కార్పొరేషన్ డైరెక్టర్ మడగలం శ్రీనివాసులు, దళవాయిపల్లె వైఎస్ఆర్‌సిపి నేత మల్లికార్జునరెడ్డి, మండల కన్వీనర్ ముస్తాక్, పుల్లంపేట సర్పంచ్ శ్రీనివాసులరెడ్డి, కుమార్‌రెడ్డి, మూరి శంకర్‌రెడ్డి, నాగేశ్వరరావు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మండలస్థాయి అధికారులు, సచివాలయ అధికారులు, సిబ్బంది, పోలీసుశాఖకు చెందిన పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజలకు చేరువగా ఆంధ్రప్రగతి బ్యాంకు

**నందలూరు, జనవరి 6 ప్రభాతవార్త**

ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంకు ద్వారా కుబేర్ (444 రోజులు) కార్యక్రమంపై శనివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎపిజిబి జనరల్ మేనేజర్ అరుణ్ ఖాతాదారులను కలుసుకొని ప్రత్యేక డిపాజిట్ పథకం గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు నందలూరు, నాగిరెడ్డిపల్లె, టంగుటూరు, లేబాక, పొత్తపి, నీలిపల్లె, పాటూరు తదితర మారుమూల గ్రామాలకు వెళ్లి బ్యాంకు సిబ్బంది ఖాతాదారులను కలుసుకుని అవగాహన కలి ్పస్తూ చైతన్యపరుస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు బ్యాంకు అందజేస్తున్న డిజిటల్ ఉత్పత్తులు, సేవలు, మహిళలకు లోన్లు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబుకే సాధ్యం

**రామాపురం, జనవరి 6, ప్రభాతవార్త:**



రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడుతోనే అభివృద్ధి సాధ్యమని మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ రాజంపేట టీడీపీ పార్లమెంటు అభ్యర్థి సుగవాసి బాల సుబ్రమణ్యం, మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్‌రెడ్డిలు అన్నారు. మండలంలోని హసనాపురం పంచాయతీ కొండవాండ్లపల్లెలో శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అవినీతి ప్రభుత్వంగా మారిందని అవినీతిపైన ఉండే శ్రద్ధ అభివృద్ధిపైన లేదని వారు ఎద్దేవా చేశారు. రాబోవు ఎన్నికల్లో తెదేపా ఘనవిజయం సాధిస్తుందన్నారు. తన తండ్రి పాలకొండ్రాయుడు ద్వారకనాథ్‌రెడ్డి తండ్రి రామసుబ్బారెడ్డిలు మంచి సన్నిహితులన్నారు. తన తండ్రి పాలకొండ్రాయుడు ద్వారకనాథ్‌రెడ్డి తండ్రి రామసుబ్బారెడ్డిలు మంచి సన్నిహితులన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తెదేపా వైపే ప్రజలు మొగ్గు చూపుతారన్నారు. అప్పట్లో రాయచోటి బస్టాండును తన తండ్రి హయాంలోనే ద్వారకనాథ్‌రెడ్డితో కలిసి బస్టాండుకు శంకుస్థాపన చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గాలివీడు మండలం మాజీ ఎంపీపీ ప్రభాకర్ నాయుడు, వెంకటరాంరెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సుభాన్, ఇర్ఫాన్ బాషా ఖాన్, మహ్మద్ రఫీ, శ్రీనివాసులు, రామచంద్ర, కిరణ్‌కుమార్‌రెడ్డి, రేఖం ఆంజనేయులు, రేఖం శివయ్య, రాజా ఖలీల్ బాషా, సుభాన్ బాషా, కిరణ్‌కుమార్‌రెడ్డి, నర్సారెడ్డి, నాగిరెడ్డి, శంకర్, వెంకటరమణ, పెంచల్‌రెడ్డి పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల నేపథ్యంలో సెక్టార్ పోలీసు ఆఫీసర్స్‌కు శిక్షణ కార్యక్రమం

**– ప్రారంభించిన జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్**




**కడప క్రైం, జనవరి 6, ప్రభాతవార్త:**

రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని ఎంపిక చేసిన సిబ్బందికి సెక్టార్ పోలీసు ఆఫీసర్స్ శిక్షణ కార్యక్రమం శనివారం జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ స్థానిక ఉమేష్ చంద్ర స్మారక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గత ఎన్నికల్లో నమోదయ్యే ట్రయల్ నడుస్తున్న కేసుల స్థితిగతులు, జిల్లాలో గుర్తించిన అతి సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ వివరాలు లైసెన్స్‌డ్ తుపాకులు, ఎన్‌బీడబ్ల్యూఎస్, గ్రామాలకు సంబంధించిన సమాచారం, చెక్‌పోస్టులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు మరియు ఇతర అంశాలను సమీక్షించి పలు సూచనలు తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాబోవు ఎన్నికలను శాంతియుతంగా జరిపించేలా ప్రణాళికా బద్ధంగా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని, క్షేత్రస్థాయిలో సమాచార వ్యవస్థను మెరుగుపరుచుకొని సమస్యలు సృష్టించే వ్యక్తులను ముందస్తుగా గుర్తించి వారిని బైండోవర్ చేయాలని ఆదేశించారు. మద్యం, గంజాయి, నాటు సారా అక్రమ రవాణాను సమిష్టిగా నియంత్రించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు ప్రవీణ్‌కుమార్, ఎస్ఎస్ఎస్‌వీ కృష్ణారావు, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అండర్14 హాకీ జాతీయ జట్టుకు ఎంపికైన విద్యాధరి విద్యార్థిని

**పులివెందుల, జనవరి 6, ప్రభాతవార్త ః**



పులివెందులలోని శ్రీవిద్యాధరి స్కూలులో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని శాంకరి మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ నగర్‌లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 2023 డిసెంబరు 31వ తేదీ నుండి 2024 జనవరి 3వ తేదీ వరకు జరిగిన అంగర్ రాష్ట్రీయ అండర్14 బాలికల హాకీ టోర్నమెంట్‌లో మన రాష్ట్ర జట్టు తరపున పాల్గొని మంచి ప్రతిభ కనపరిచి జాతీయస్థాయి జట్టుకు ఎంపిక కావడం జరిగింది. ఈ అమ్మాయి తండ్రి రవికాంత్ హోంగార్డుగా పనిచేస్తున్నారు. తల్లి ఛాయా గృహిణి. ఈ విద్యార్థిని ప్రతిభచూపడం పట్ల సీఈవో భానుప్రకాష్, కరస్పాండెంట్ నాగరాజు, ప్రిన్సిపల్ జాకీర్‌హుసేన్, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

## దేశంలోనే రూ.3వేల ఫించన్ ఇచ్చే రాష్ట్రం ఆంధ్రా

**ఎమ్మెల్యే నవాజ్‌బాషా**

**నిమ్మనపల్లె, జనవరి 6 ప్రభాతవార్త:**



దేశంలో ఏ రాష్ట్రంలోనూ రూ.3వేలు పించన్ ఇవ్వడం లేదని ఏపిలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మాత్రమే రూ.3వేలు ఫించన్ ఇస్తోందని దేశానికి ఇది ఆదర్శమని ఎమ్మెల్యే నవాజ్ బాషా అన్నారు. శనివారం నిమ్మనపల్లె మండల సింగల్‌విండో కార్యాలయ ఆవరణంలో ఎంపిపి నరసింహులు అధ్యక్షతన ఫించన్ల పంపిణీ కా ర్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్ కుటుంబం మనసున్న కుటుంబమని పేదవారిని తమ కుటుంబసభ్యులుగా బావించారని, జగనన్న వాలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చి అవినీతి లేకుండా పెన్షన్‌దారుల ఇంటివద్దకే వెళ్ళి పించన్లు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్ పథకాలను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా 5241 మందికి పించన్లు పంపిణీ చేశారు. రూ.1.57కోట్లు చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈకార్యక్రమంలో మార్కెట్‌యార్డు ఛైర్మెన్ శ్రీనివాసులురెడ్డి, ఎంపిపి నరసింహులు, సదాశివరెడ్డి, వైఎస్ఆర్ నాయకులు రమణారెడ్డి, సింగల్‌విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు జయసింహారెడ్డి, సర్పంచ్ భాస్కర్, శశిధర్‌రెడ్డి, నరేంద్ర, మల్లప్ప, తహశీల్దార్ మంజుల, ఎస్ఐ రామక్రిష్ణ, ఏఈ వసంతరెడ్డి, ఎంఈఓ హేమలత, ఏపిఓరమేష్, ఏపిఎం రజని, మండలంలోని సర్పంచ్, ఎంపిటిసి సభ్యులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మీ నరసింహ స్వామికి కళ్యాణోత్సవం

**గోపవరం, జనవరి 6 ప్రభాతవార్త;**



మండలంలోని వల్లెరవారిపల్లెకు సమీపంలో వెలసిన స్వయంభూ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారికి మార్గశిర మాసం నాల్గవ శనివారం భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. ప్రత్యేక పూజాభిషేకాలను కూడా నిర్వహించారు. పలు రకాలైన పూల మాలలతో చేసిన స్వామి అలంకరణను కన్నుల పండుగగా భక్తులు దర్శించుకొన్నారు. ఈ ఆలయంలో వెలసిన శ్రీ నరసింహ స్వామిని దరి ్శంచుకొంటున్న వారి సమస్యలు వెంటనే పరిస్కారం అవుతున్నాయి. ఆలయ పూజారి పెంచలయ్య అందించే సేవల పట్లా ప్రజలు ఆనందోత్సాహాలను వ్యక్తంచేస్తోన్నారు. స్వామి కార్యక్రమం వీడియో ద్వారా సుదూర ప్రాంతాలకు ప్రసారం అయింది. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలను పంపిణీ చేసారు. దాతల ఆర్థిక సహకారంతో ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం జరిగింది, గ్రహ దోషాలకు గురైన వారికోసం ప్రత్యేక పూజలను నిర్వహించారు.

## ప్రారంభమైన వికసిత్ భారత్ సంకల్పయాత్ర

**చిన్నమండెం, జనవరి 6(ప్రభాతవార్త):**

మండల పరిధిలోని పడమటికోన, కలిబండ గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం 13వ తేదీల వరకు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ దివ్య తెలియజేశారు.

# ఆంజనేయస్వామి ఆలయానికి భూమిపూజ

**పులివెందుల, జనవరి 6, ప్రభాతవార్త ః**



పులివెందులలోని ఆర్టీసీ బస్టాండు పక్కన ఉన్న ఆంజనేయస్వామి ఆలయానికి కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి శనివారం భూమిపూజ చేశారు. మునిస్సపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి, ఛైర్మన్ వరప్రసాద్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడ నిర్వహించిన ఓ వివాహ వేడుకలో ఎంపీ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగం దుర్మార్గం

**వేంపల్లె, జనవరి 6, ప్రభాతవార్త ః**

రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలపై ఎస్మా చట్టం ప్రయోగించడం దుర్మార్గమని, ప్రభుత్వ నియంతృత్వ పోకడలకు పరాకాష్ట అని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి విరుచుకుపడ్డారు. శనివారం వేంపల్లెలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అంగన్వాడీ వ్యవస్థ ఎంతో మహోన్నతమైందన్నారు. కాంగ్రెస్ మానసపుత్రిక అన్నారు. అంగన్వాడీలకు ప్రభుత్వం ఇస్తున్న గౌరవవేతనం చాలా తక్కువ అన్నారు. సుప్రీం కోర్టు ఉత్తర్వుల ప్రకారం గ్రాచ్యుటీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. గత 26రోజులుగా గాంధేయ పద్ధతిలో నిరసన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. గోరుచుట్టు మీద రోకటిపోటులా అంగన్వాడీల మీద ఎస్మా చట్టం ప్రయోగించడం తగదన్నారు. ప్రభుత్వం వెంటనే ఎస్మా చట్టాన్ని ఉపసంహరించుకోవాలని తెలిపారు. లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో అంగన్వాడీ మహిళల కన్నీటి వరదల్లో వైకాపా ప్రభుత్వం కొట్టుకుపోవడం తథ్యమని తులసిరెడ్డి హెచ్చరించారు.

# అకస్మాత్తుగా హాస్టళ్ళను తనిఖీ చేసిన మైదుకూరు జడ్జి

**ఖాజీపేట, జనవరి 6, ప్రభాతవార్త:**



ఖాజీపేట లోని బాలికల సంఘిక సంక్షేమ హాస్టల్ ను హఠాత్తుగా శనివారం నాడు మైదుకూరు జడ్జి ఖాజా మొయినుద్దీన్ తనిఖీ చేశారు. మొదటగా బాలికల హాస్టల్ లో ఆహార పదార్థాలు సరిగా లేకపోవడంతో పాటు స్థానిక హాస్టల్లో వసతులైన టాయిలెట్లు మిగితా వసతులు సరిగా లేవని వారి పైన మండిపడ్డారు. అంతేకాకుండా విధులు నిర్వహించవలసిన వార్డెన్ అక్కడ లేకపోవడం విద్యార్థినుల బయోమెట్రిక్ స్వయంగా వేసుకోవడంపై ఒకింత అసహనం వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం ఉండవలసిన ఆహార పదార్థాలు లేకపోవడంపై తీవ్రంగా మండిపడ్డారు. తదానంతరం ఇంటిగ్రేటెడ్ బాలుర హాస్టల్ ను సందర్శించిన ఆయన అక్కడున్న వసతులపై ఆరా తీయగా పొంతన లేని సమాధానాలు చెప్పడంతో పాటు విద్యార్థులు అందరూ ఒకే మాట మీద ఉండడం ఆయనకు ఆశ్చర్యం కలిగించింది. స్థానిక వసతులైన టాయిలెట్లు సరిగా లేకపోవడంపై స్థానిక మండల రెవెన్యూ అధికారి ఉమాభారతి హాస్టల్ వారిపై మండిపడడంతో పాటు ఆ విషయాన్ని జడ్జి గారి కూడా తెలియజేయడం విశేషం. ఈ కార్యక్రమంలో ఖాజీపేట మండల తాసిల్దార్ ఉదయభారతి, మైదుకూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నారాయణరెడ్డి, జై కేచారి, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ జ్వాలా, శివరామకృష్ణ నాగిరెడ్డి కరిముల్లా, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికి సంక్షేమ పథకాలు

**ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి**

**చాపాడు, జనవరి 6, ప్రభాతవార్త:**



అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని చియ్యపాడు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పింఛన్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మాట ఇస్తే అమలు చేస్తారన్నారు. వైఎస్సార్ కుటుంబం మనసున్న కుటుంబం అని పేర్కొన్నారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వచ్చిన తరువాత అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి కుల, మత, వర్గ, పార్టీలకు అతీతంగా వితంతు, వృద్ధాప్య, వికలాంగ పింఛన్‌లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు లక్ష్మయ్య, సచివాలయ కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, సర్పంచ్ శివప్రసాద్, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, కాత్యాయని కన్‌స్ట్రక్షన్స్ అధినేత పెద్దిరెడ్డి వెంకటరమణారెడ్డి, ఎంపీడీఓ శ్రీధర్‌నాయుడు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పుల్లరి పేరుతో ఇసుకపై వసూలుచేసే అధికారం వరదకు లేదు

**వైస్‌చైర్మెన్ పాతకోట బంగారు మునిరెడ్డి**

**ప్రొద్దుటూరు, జనవరి 6, ప్రభాతవార్త:**



గ్రామంలో పుల్లరి పేరుతో ఇసుకపై డబ్బులు వసూలు చేసే అధికారం మాజీ ఎమ్మెల్యే వరదకు లేదని, పుల్లరికి అర్థం ఏమిటో పెద్దాయన తెలుసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పాతకోట బంగారు మ ఉనిరెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని చైర్మెన్ ఛాంబర్‌లో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన ఘాటుగా స్పందించారు. ఇసుకపై ఒక గ్రామంలోని వారంతా కలిసి కమిటీగా ఏర్పడి వసూలుచేసే డబ్బు పుల్లరి కాదని, పుల్లరి అంటే గ్రామంలో పంట పొలాలలో పంటను పూర్తిగా సేకరించిన తర్వాత గొర్రెల గ్రాసం కోసం యాదవులు చెల్లించే మొత్తాన్ని పుల్లరి అంటారని వివరించారు. ఇసుక ఉన్న నదీ పరివాహక ప్రాంతాల్లోని గ్రామాలన్నింటిలో ఇసుక కోసం, ఎర్రచందనం, టేకు లభ్యమయ్యే ప్రాంతాల్లో వాటి కోసం ఆ గ్రామాల్లో కమిటీ ఏర్పాటుచేసుకొని పుల్లరి వసూలె చేసి వాటిని వినియోగించుకుంటామని చెబితే ప్రభుత్వం ఊరుకోదన్నారు. ప్రొద్దుటూరు పరిధిలోనే ఇసుక లభ్యమయ్యే ప్రాంతాల్లో ఇలా పుల్లరి వసూలు చేస్తే మాజీ ఎమ్మెల్యే వరదనే స్వయంగా ఉన్నతాధికారులకు ఫిర్యాదుచేసే వారని వివరించారు. గతం నుండే జమీందారు కుటుంబం తమదని చెప్పే ఆయన ఎంతమందికి సహాయం చేశారో స్పష్టం చేయాలన్నారు. ఎమ్మెల్యే రాచమల్లు బ్రతకలేక ప్రొద్దుటూరుకు వలస రాలేదని కేవలం విద్యాభ్యాసం కోసమే ఎమ్మెల్యే రాచమల్లు, ఆయన సోదరి, సోదరుడు, అమ్మమ్మ ఊరైన ప్రొద్దుటూరుకు వచ్చారని తెలిపారు. తమకు గతంలోనే ఆస్తులు ఉన్నాయని, తమ ఆడ పడుచులను పేదవారి ఇంటికి పంపగలమా అని ప్రశ్నించారు. ఇకనైనా ఎమ్మెల్యే గురించి కానీ, తమ గురించి కానీ మట్లాడే ముందు నిజనిజాలు తెలుసుకోవాలని హితవు పలికారు.

## రాంప్రసాద్‌రెడ్డిని సన్మానించిన బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్



**చిన్నమండెం, జనవరి 6(ప్రభాతవార్త):**

మండలంలోని పడమటికోన గ్రామం బోరెడ్డిగారిపల్లెలో శనివారం రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని వద్దెర బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే వెంకట్ తన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి గజమాలతో దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం రాంప్రసాద్‌రెడ్డిని వెంకట్ సన్మానించారు. ఈ సమావేశంలో టీడీపీని గెలిపించుకోవడానికి చేపట్టవలసిన కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ నాయకులు, కార్యకర్తలు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# కేఓఆర్ఎం కాలేజీలో చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత



**కడప, జనవరి 6, ప్రభాతవార్త ః**

కడప నగరంలోని స్థానిక కే ఓ ఆర్ ఎం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో ఫైనల్ ఇయర్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన విద్యార్థిని వేమ కీర్తన జె ఎన్ టి యు యూనివర్సిటీ, అనంతపురం ఉమెన్స్ హ్యాండ్ బాల్ టీంకి సెలెక్ట్ అయ్యారు. ఈ ఉమెన్స్ హ్యాండ్ బాల్ టీం త్వరలో కేరళ యూనివర్సిటీ ప్రాంగణములో జరగబోయే నేషనల్ లెవెల్ టోర్నమెంట్ ఆడనున్నారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ శ్రీమతి లిఖితా రెడ్డి గారు జె ఎన్ టి యు హ్యాండ్ బాల్ టీం కి సెలెక్ట్ అయిన వేమ కీర్తనను అభినందిస్తూ తమ కళాశాల చదువుతోపాటు వ్యక్తిత్వ వికాసానికి దోహదపడే క్రీడలను అన్ని విధాలుగా సపోర్ట్ చేస్తున్నట్లు తెలియచేశారు. ప్రిన్సిపల్ శ్రీమతి జి లావణ్య, ఫిజికల్ డైరెక్టర్ విక్రమ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు త్వరలో నేషనల్ టోర్నమెంట్లో ఆడబోయే వేమ కీర్తనకు అభినందనలు తెలియజేశారు.

## వరద కన్నా ఉన్నతమైనది రాచమల్లు కుటుంబం

**కౌన్సిలర్ వరికూటి ఓబుల్‌రెడ్డి**

**ప్రొద్దుటూరు, జనవరి 6, ప్రభాతవార్త:**



మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి కుటుంబం కన్నా సేవాగుణంలోనే ఉన్నత విద్యలోనూ ఆస్థిపాస్థులలోనూ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి కుటుంబం ఉన్నతమైందని 4వ వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబుల్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక మున్సిపల్‌కార్యాలయంలోని చైర్మెన్ ఛాంబర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే వరద వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. కామనూరులో ఇసుకపై అక్రమంగా డబ్బులు చేసే విషయంలో మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి గురించి ప్రస్తావిస్తే రాఘవరెడ్డిని లాగడం మాజీ ఎమ్మెల్యేకు తగదన్నారు. రాఘవరెడ్డి ఆయన కుమారుడు చాలా మంచివారని తెలిపారు. ఎమ్మెల్యే రాచమల్లు పుల్లరి డబ్బు గురించి మాట్లాడలేదని, ఆ డబ్బుమీరు వాడబుకోలేదనేది వాస్తవమని, కానీ అసలు ఇసుకపై మీరు డబ్బులు వసూలుచేసే అధికారం ఎక్కడిదని ఎమ్మెల్యే అధికారులను నిలదీసిన మాట వాస్తవమన్నారు. ప్రజాప్రతినిధిగా ఎమ్మెల్యే ప్రజలకు ఇబ్బంది కలిగితేనే స్పందించారని వివరించారు. గతంలో వరదరాజులరెడ్డి తనకు ఒక సమయంలో సహాయం చేశారని, అలాగే ఎమ్మెల్యే ఎందరికో సహాయం చేశారని తెలిపారు. తాను వైసిపి హయాంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధి తెలిసి ప్రజలకు ఓట్లు అడుగుతామని స్పష్టం చేశారు.

## అవ్వాతాతలకు అండగా వైసీపీ ప్రభుత్వం

**నూతనంగా 110 మందికి నూతన పెన్షన్లు మంజూరు**

**మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి**

**బద్వేలు రూరల్ , జనవరి6 (ప్రభాతవార్త ):**



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో పార్టీలు, కులాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందజేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, వైస్ చైర్మన్ గోపాలస్వామి, మున్సిపల్ అధ్యక్షులు సుందర రామిరెడ్డి ,కన్వీనర్ యద్దారెడ్డి, వైసీపీ అధికార ప్రతినిధి శింగమాల వెంకటేశ్వర్లు, మార్కెట్‌యార్డు చైర్మన్ పుత్తా లక్ష్మిదేవి, శ్రీరాములు, వైస్‌చైర్మన్ నాగం సుబ్బారెడ్డిలు అన్నారు. శనివారం మున్సిపల్ కమిషనర్ క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా మంజూరైన 110 పెన్షన్లను వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డితో పాటు పలువురు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిననాటినుంచి అవ్వాతాతలకు అండగా ఉంటూ, విడతల వారీగా రూ.3వేల వరకు పెన్షన్ మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రతి అవ్వా, తాత ముఖంలో చిరునవ్వు చూడడమే ముఖ్యమంత్రి ధ్యేయమన్నారు. గతంలో మున్సిపాలిటీ పరిధిలో 7,480 మందికి పెన్షన్లు ఇవ్వడం జరుగుతుందని అయితే నూతనంగా మంజూరైన పెన్షన్లతో కలిసి రూ.7590 మందికి రూ.2,28,25.000/లు ప్రతి నెలా వాలంటీర్ల ద్వారా 1వ తారీఖు పెన్షన్లను అర్హులైన ప్రతి ఒక్కరి గడప వద్దకు అందించిన ఘనత వైసీపీకి దక్కుతుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను 98 శాతం పూర్తి చేశారని ప్రతి కుటుంబం జగనన్న ప్రభుత్వంతో లబ్ది చేకూరుతుందని నమ్మితేనే తిరిగి వైసీపీకి ఓట్లు వేయాలని వృద్ధులను వారు కోరారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దుద్దకూరి సత్యనారాయణ, చెవుల వెంకటేశ్వర్లు, బండి చెన్నయ్య, మౌలాలి తో పాటు నాగిరెడ్డి శంకర్‌రెడ్డి మున్సిపల్‌మేనేజర్ సుధీర్, పవన్, వెల్ఫేర్ సెక్రటరీలు మెప్మా ఆఫీసర్ అయ్యావారయ్య, పలువురు మున్సిపల్ సిబ్బంది , వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఏ రాష్ట్రంలోని విధంగా అర్హులందరికీ పారదర్శంగా పెన్షన్లు

**జిల్లా కలెక్టర్ గిరీష పియస్, ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి,**

**శాసన మండలి డిప్యూటీ చైర్మెన్ జకియా ఖానం**

**రాయచోటి, జనవరి06, ప్రభాత వార్త :**



ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో అర్హులందరికీ నెలకు రూ.3వేలు నెన్షన్ ఇస్తూ అవ్వాతాతల ముఖంలో చిరునవ్వులు చూడడం జరుగుందని జిల్లా కలెక్టర్ గిరీష పియస్, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, శాసన మండలి డిప్యూటీ చైర్మెన్ జకియా ఖానం లు పేర్కొన్నారు. శనివారం రాయచోటి మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో వైయస్ఆర్ పెన్షన్ కానుక కింద పెంచిన పింఛన్లను మరియు కొత్త పింఛన్లను పంపిణీ కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రభుత్వ పథకాలు పేదల ముంగిటకు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. జనవరి 1వ తేదీ నుండి రూ,3వేలు పించన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గతంలో పించన్ కావాలంటే కార్యాలయాల చుట్టూ తిరిగేవారని నేడు సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఫించన్లు జరుగుతుందన్నారు. మన రాష్ట్రంలో ఎటువంటి లంచాలకు తావు లేకుండా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో ప్రజల కష్టాలను చూసి మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి మాటను వందశాతం అమలు చేసి ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. చెప్పిన మాట ప్రకారం 3వేలకు పించన్ పెంచి నేడు అవ్వాతాతలకు ఇవ్వడం జరుగుతుందన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమమం ద్వారా ప్రతి ఇంటికీ వెళ్లి అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం శాసన మండలి డిప్యూటీ చైర్మెన్ జకియా ఖానం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కుల మత ప్రాంత బేదాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేయడం జరుగుతున్నదన్నారు. ఎక్కడా లేని విధంగా వాలింటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రతి పథకాన్ని ప్రజల ముంగిటకు చేరవేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం వారు మున్సిపాలిటీ లో మృతి చెందిన ఇద్దరు పారిశుద్ధ్య కార్మికులు శివశంకర్, బి సుశీల వారి కుటుంభ సభ్యులకు ఒక్కొక్కరికీ రెండు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. అనంతరం వైయస్ఆర్ కానుక కింద రాయచోటి పట్టణం పరిధిలోని 196 మంది లబ్ధిదారులకు రూ.588000ల విలువైన చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమమంలో మున్సిపల్ చైర్మెన్ ఫయాజ్ భాష, మార్కెట్ యార్డ్ చైర్మెన్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమీషనర్ గంగా ప్రసాద్, డీఆర్‌డిఏ పిడి సత్యనారాయణ, మున్సిపల్ కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెల్లాల పుణ్యక్షేత్రం శ్రీఆంజనేయస్వామి శ్రీసంజీవరాయ స్వామిగా నడయాడిన ప్రదేశం ఎంతో పవిత్రమైనది

**రాజుపాళెం, జనవరి06, ప్రభాతవార్త.**



మండల పరిధిలోని వెలా ్లల పుణ్యక్షేత్రంలోని శ్రీ న ంజీవరాయ ుస్వామి, శ్రీచెన్నకేశవస్వామి ఆలయాల పున:నిర్మాణంనకు శనివారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి భూమిపూజ చేశారు. మొదటి విడతగా రూ.3.55 కోట్ల నిధులతో ఆలయ పున:నిర్మాణం భూమిపూజ కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్ఛరణతో భక్తుల జయజయ గోవిందనామ స్మరణలతో శాస్త్రోక్తంగా ఆగమశాస్త్రం ప్రకారం శంఖువుస్థాపన కార్యక్రమం వైభవంగా జరిగినది. శ్రీసంజీవరాయస్వామి, శ్రీచెన్నకేశవస్వామి వారిని ఎమ్మెల్యే దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాదాయధర్మాదాయ శాఖ వారు ఏర్పాటు చేసిన శిలాఫలకంను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈసందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ వెల్లాల శ్రీసంజీవరాయస్వామి ఆలయ ప్రవిత్రను తెలుపుతూ సంజీవని పర్వతం ఎత్తుకొని శ్రీరామ బంటుగా కార్యదీక్షతో శ్రీఆంజనేయుడు కుందూనది తీరంలో సంధ్యావందనం చేసుకొనుటకు సేదతీరి ఇక్కడ నడయాడిన ప్రదేశం ఎంతో పవిత్రమైనదని సంజీవని పర్వతంతో వచ్చాడుకాబట్టి శ్రీసంజీవరాయస్వామిగా వెలిశాడని ఇక్కడి నుండి ఏకార్యం తలపెట్టినా దిగ్విజయంగా కొనసాగుతుందని భక్తు ప్రగాఢనమ్మకం కనుక నేను సైతం నారాజకీయ అరగ్రేటంను ఇక్కడి నుండే ప్రారంభిచానని గర్వంగా తెలిపారు. ఆలయ పూర్తి నిర్మాణం మొత్తం రూ.18.55కోట్ల నిధులతో గొప్ప ఆలయంను నిర్మించి పూర్వవైభవంను తీసుకొస్తానని తెలుపుతూ ఇంతటి పవిత్రమైన కార్యక్రమంలో మహిళలు, అవ్వాతాతలు పాల్గొనే విధంగా నేడు పెన్షన్ పెంపు ప్రారంభం పంపిణీ కార్యక్రమం కూడా ఇక్కడే నిర్వహించి ఆలయ నిర్మాణం భూమిపూజ కార్యక్రమంలో బాగస్వాములను చేయటం జరిగిదన్నారు. ఈశ్రీసంజీవరాయస్వామి ఆశీస్సులతో నాగెలుపు, జగనన్న మళ్ళీ సియం కావటం కాయమని ఎమ్మెల్యే రాచమల్లు జోష్యం చెప్పారు. ఈకార్యక్రమంలో పోరెడ్డినరశింహ్మారెడ్డి, వరికూటి ఓబురెడ్డి, ఇఓ సుబ్బనరసయ్య, ఆలయ కమిటి మాజీ చేర్మేన్ విజయలక్ష్మీ, బలరామిరెడ్డి, జడ్పిటిసి సభ్యురాలు అంజనీకుమారి, ఎంపిపి సలోమి, మండల ఉపాధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, రాజారాంరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, ప్రవళ్ళిక, పరిమళ, కోనేటి సునంద, ప్రభావతి, మండల వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత వైద్యశిబిరం

**బద్వేలు రూరల్ , జనవరి6 (ప్రభాతవార్త ):**



బద్వేలు సమీంలోని డి అగ్రహారంలో రిత్విక్ ప్రాజెక్టు సైట్‌లో శనివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరం విజయవంతమైంది. ఈ వైద్యశిబిరం రెండు రోజులపాటు నిర్వహించనున్నట్లు వైద్యాధికారులు సోయెబ్, డాక్టర్ నవీన్‌లు తెలిపారు. శనివారం నాటి శిబిరంలో సాధారణ చెకప్, బీపీ, షుగర్, ఈసీజీలతో పాటు అధునాతన సాంకేతికతతో 2డి ఎకో పరీక్షలు నిర్వహించారు. సాధారణ గుండె, కంటి పరీక్షల కోసం ప్రత్యేక బృందం కడప శ్రీశ్రీ హోలిస్టిక్, పుష్పగిరి ఆసుపత్రుల నుంచి విచ్చేసిన వైద్యులు సిబ్బంది వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఏవైనా ఆరోగ్యసమస్యలు ఉన్నట్లయితే తక్షణమే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలన్నారు.

## పాఠశాలలు, హాస్టళ్లను ఆకస్మిక తనిఖీ

**పుల్లంపేట, జనవరి 6 ప్రభాతవార్త**



పుల్లంపేట మండలంలో అన్ని ప్రభుత్వ వసతిగృహాలను, పాఠశాలలను మండల లీగల్ సర్వీసెస్ కమిటి ఛైర్మన్, నందలూరు న్యాయమూర్తి కె.లత శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ ఏపి మోడల్‌స్కూల్, వసతిగృహం, కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల, వసతిగృహం, ప్రభుత్వ ఎస్‌సి బాలికల వసతిగృహం, ఇంటిగ్రేటెడ్ బాలుర వసతిగృహం, బిపి శేషయ్య సంస్కృత పాఠశాల తదితర వాటిని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసినవారిలో ఉన్నారు. ఈ తనిఖీల్లో వసతిగృహాల్లో విద్యార్థిని విద్యార్థులకు చిన్న చిన్న సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. వంటశాల, భోజనశాలను పరిశీలించారు. పాఠశాల, పరిసరాలను తదితర సిసి కెమెరాలను వాటిని పరిశీలించడం జరిగింది. మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని ఈ సందర్భంగా ఆమె సిబ్బందిని ఆదేశించారు. బిపి శేషయ్య సంస్కృత పాఠశాలలో తనిఖీ సమయంలో పిల్లలకు సమయానికి భోజనం అందడంలేదని, భోజనం సక్రమంగా లేదని, సరిగ్గా ఉడకని అన్నాన్ని పిల్లలకు పెడుతున్నారని, పరిసరాలు శుభ్రంగా లేవని, మెనూ ప్రకారం పిల్లలకు భోజనం ఏర్పాటు చేయలేదని తెలుసుకుని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు పిల్లల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, కనీస వసతులు పట్టించుకోవడంలేదని తెలుసుకున్న ఆమె అసహనం వ్యక్తం చేసినట్లు ఆమె పంపిన ఆ ప్రకటనలో పేర్కొన్నారు. గవర్న మెంట్ ఎస్‌సి బాలికల హాస్టల్ నందు వేడినీరు సమస్య ఉందని న్యాయమూర్తి దృష్టికి రాగా సమస్యను పరిష్కరించాలని వసతిగృహ అధికారిని ఆదేశించారు. పుల్లంపేట హాస్టల్లో పిల్లలకు దుప్పట్లు సరిగా లేవని విషయం ఆమె దృష్టికి రాగా దుప్పట్లు త్వరగా అందించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో న్యాయవిజ్ఞాన సదస్సును మండల సర్వీస్ కమిటీ ఛైర్మన్ లత నిర్వహించారు. ఈ తనిఖీలో ఈమె వెంట పుల్లంపేట ఎస్ఐ రఘురాం, కోర్టు కానిస్టేబుళ్లు, కోర్టు స్టాఫ్, పిఎల్‌వి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## విశ్వసనీయతకు మరో పేరు సిఎం జగన్

**పింఛను పెంపు కార్యక్రమంలో... ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు**

**చిట్వేలి, జనవరి 6 ప్రభాతవార్త**



భారతదేశంలోనే మొదటిసారిగా వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు ప్రతినెలా అందించే పింఛను నగదును 3 వేలకు పెంచి పరిపాలనలో విశ్వసనీయతకు సిఎం జగన్ మరోపేరుగా నిలిచారని, ప్రభుత్వ విప్, శాసనసభ్యులు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. శనివారం చిట్వేలి జిల్లా పరిషత్‌పాఠశాలలో వైఎస్ఆర్ పింఛను పెంపు, నూతన పింఛను పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తాను మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తన పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా 2 వేల రూపాయల సామాజిక పెన్షన్‌ను 3 వేలకు పెంచి అవ్వాతాతల ఆనందమే లక్ష్యంగా పరిపాలన చేస్తున్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఆంధ్రప్రదేశ్‌లో 3 వేలకు సిఎం జగన్ పెంచారని, ఇది చారిత్రాత్మకమన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి విడతలవారిగా పింఛను పెంచిన ఘనత సిఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. సచివాలయాల ద్వారా అర్హులకు పింఛన్లు పారదర్శకంగా మంజూరు చేస్తున్నామన్నారు. ప్రతినెలా కేవలం పెన్షన్ల పంపిణీకి సుమారు 2000 కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ఘనత సిఎం జగన్‌మోహన్‌రెడ్డిది అని, చిట్వేలి మండలవ్యాప్తంగా ప్రతినెలా సుమారు 6 వేల పెన్షన్‌ల ద్వారా 2 కోట్ల కూపాయల నగదు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా జనరంజకపాలన అందిస్తున్న జగనన్న ప్రభుత్వానికి మీ ఆశీస్సులు ఎళ్లప్పుడు ఉండాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు ఎల్వి మోహన్‌రెడ్డి, వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కనీస వేతనాల అడ్వైజర్ బోర్డు సలహామెంబర్ మలిశెట్టి వెంకటరమణ, ఎంపిపి చంద్ర, ఉప ఎంపిపి సుబ్రమణ్యంరెడ్డి, లింగం లక్ష్మీకర్, సర్పంచ్ దండు లక్ష్మీ, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, శివారెడ్డి, కనకరాజు, నాగేశ్వర, పోతయ్య, సుబ్బరాయుడు, సుధాకర్, తహశీల్దారు శిరీష, ఎంపిడిఓ శివరామిరెడ్డి, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.